# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 9-7-2023 | RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 | సంపుటి :29 | సంచిక: 260 | పేజీలు:6 | వెల: రూ.1/-


## ఒడిశా రైలు ప్రమాదంపై సీబీఐ దర్యాప్తులో కీలక పరిణామం

**– ముగ్గురు ఇండియన్ రైల్వే ఉద్యోగులను అరెస్ట్**

న్యూఢిల్లీ జూలై 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఏకంగా 293 మంది ప్రాణాలను బలిగొన్న ఒడిశా రైలు ప్రమాదంపై సీబీఐ దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఈ దుర్ఘటనలో కుట్రకోణంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ ప్రమాదంతో సంబంధమున్న ముగ్గురు ఇండియన్ రైల్వే ఉద్యోగులను అరెస్ట్ చేసింది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్(సిగ్నల్) అరుణ్ కుమార్ మెహతా, సెక్షన్ ఇంజనీర్ మహ్మద్ అమీర్ ఖాన్, టెక్నీషియన్ పప్పు కుమార్‌లను అదుపులోకి తీసుకుంది.

హత్యకు సమానం కాని శిక్షించదగిన నేరం, ఆధారాల చెరిపివేత కింద కేసులు నమోదు చేసినట్టు పేర్కొంది. వీరి ముగ్గురి చర్యలే ప్రమాదానికి దారితీశాయని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఉద్దేశ్యపూర్వకం కాకపోయినప్పటికీ వారి చర్యలు విషాదానికి దారితీస్తాయని వారికి తెలుసని తెలిపాయి.

కాగా ఉద్దేశ్యపూర్వకంగా చేసి ఉంటే హత్యానేరం కింద కేసు పెట్టి ఉండేవారు.కాగా రైల్వేస్ సేఫ్టీ కమిషనర్ గతవారమే కీలక ప్రకటన చేశారు.

మానవ తప్పిదమే ప్రమాదానికి కారణమని తేల్చేశారు. సిగ్నలింగ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వర్కర్లే ఇందుకు కారణమని చెప్పిన విషయం తెలిసిందే.

## సాయిచంద్ కుటుంబానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శ



హైదరాబాద్, జులై 8: గాయకుడు సాయిచంద్ కుటుంబాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. గుర్రంగూడలోని సాయిచంద్ స్వగృహానికి వెళ్లి.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు.

కాగా, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల నుంచి సేకరించిన నిధులతో సాయిచంద్ కుటుంబానికి కోటిన్నర చొప్పున ఆర్థిక సహాయం, వారి పేరంట్స్‌కు 25లక్షల చొప్పున సహాయం అందించారు. అలాగే సాయిచంద్ సతీమణి రజనికి గిడ్డంగుల సంస్థ చైర్ పర్సన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎమ్మెల్సీ రమణ పరామర్శించిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ తండ్రి ఎల్. జి. రాం ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు పరామర్శించారు. శనివారం జగిత్యాల్లోని రమ్మన్న ఇంటికి వచ్చిన రమేష్ బాబు ఎల్.జి. రాం చిత్రపటానికి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి రమణా తో పాటు సోదరులు శేఖర్, శ్రీనివాసులతోపాటు కుటుంబ సభ్యులను ఓదార్చే సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర రావు , జగిత్యాల జెడ్.పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జెడ్.పి.టి.సీలు గట్ల మీణయ్య, మ్యాకల రవి, ఎం.పి.పి చంద్రయ్య గౌడ్, సెస్ డైరెక్టర్లు హరి చరణ్ రావు, పొన్నాల శ్రీనివాసరావు, ఆకుల గంగారాం, వైస్ ఎం.పి.పి రవి చంద్రరావు, పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సత్తిరెడ్డి, మల్యాల దేవయ్య, రైతు సమన్వయ సమితి కన్వీనర్లు ప్రతాప రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడ్డం హనుమాండ్లు, డప్పుల అశోక్, నాయకులు గంగం మహేష్, భైరగోని రమేష్, సర్పంచులు, ఎం.పి.టి.సీలు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

### నేటి కందం– నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ అంబుజ నాభుని దయచే
జంబూ ద్వీపమున గూడ చక్కని గతిలో
వింబుల్డన్ టెన్నీస్ – కథ
నంబుట వినిపించు చుండె నాటికి నుండిన్॥

(9-7-1877 వింబుల్డన్ ప్రారంభమైన రోజు..)



–రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణ ప్రజల 45 ఏళ్ల కల.. మోదీ ప్రసంగంపై కేటీఆర్ విమర్శలు..



హైదరాబాద్, జులై 8:వరంగల్ జిల్లా వేదికగా తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొనసాగిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణ ప్రజల 45 ఏళ్ల కల, డిమాండ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌కు రూ. 20 వేల కోట్ల లోకోమోటివ్ ఫ్యాక్టరీ తన్నుకుపోయిన ప్రధాని, రూ. 520 కోట్ల రైల్వే వ్యాగన్ రిపేర్ షాప్ పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తొమ్మిదేళ్లలో దేశ యువత కోసం చేసిన ఒక్క మంచి పనైనా ప్రధాని చెప్తే బాగుండేది. దేశ చరిత్రలోనే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోదీ అని మండిపడ్డారు.

### మోదీ ప్రసంగమంతా అసత్యాలే.. బీజేపీని తరిమేస్తారు..

ప్రధానమంత్రి మోదీ పర్యటన మొత్తం ఆత్మవంచన, పరనింద అన్న తీరుగా కొనసాగిందని కేటీఆర్ అన్నారు. ప్రధానమంత్రి ప్రస్తావించిన అభివృద్ధి కార్యక్రమాల నుంచి మొదలుకొని తన ప్రసంగం మొత్తం అసత్యాలతో కొనసాగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి మోదీ కేవలం ఇక్కడి ప్రభుత్వం పైన అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం అలవాటుగా మారిందన్నారు. మోదీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా, ఉపన్యాసం ఇచ్చి ఉత్త చేతులతో వెళ్లిపోవడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెబితే బాగుండేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో అడుగడుగునా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని, భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని, రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఆ పార్టీని తెలంగాణ నుంచి ప్రజలు తన్ని తరిమేస్తారని కేటీఆర్ కుండబద్దలు కొట్టారు.

### మోదీ తెలంగాణ ప్రజలను అవమానించడమే.. బీజేపీ గుణపాఠం ఖాయం..

45 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, డిమాండ్ అయిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో రైల్వే రిపేర్ షాప్ పేరుతో ప్రధానమంత్రి తెలంగాణ ప్రాంతానికి ఏదో గొప్ప మేలు చేసినట్లు చెప్పడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రజలు అడుగుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పట్టించుకోకుండా తన సొంత రాష్ట్రానికి రూ. 20 వేల కోట్ల లోకోమోటివ్ ఫ్యాక్టరీని మోసపూరితంగా తరలించుకుపోయిన మోదీ సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ అనే నినాదం.. గుజరాత్ కా సాత్, గుజరాత్ కా వికాస్‌గా మారిపోయిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిది సంవత్సరాలలో అడిగిన బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పునః ప్రారంభం, తెలంగాణలోని జాతీయ రహదారి ప్రాజెక్టుల నుంచి మొదలుకొని, నూతన రైల్వే లైన్లు ఏర్పాటు, రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను పక్కన పెట్టిన ప్రధానమంత్రి తెలంగాణ పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని, వివక్షను రాష్ట్ర ప్రజలను గమనిస్తున్నారని, సరైన సమయంలో బీజేపీకి గుణపాఠం చెప్పడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు.

### దేశ చరిత్రలోనే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోదీ

దేశానికి గోల్డెన్ పీరియడ్ వచ్చిందని, యువత ఈ బంగారు కాలాన్ని వినియోగించుకోవాలన్న ప్రధానమంత్రి అసలు దేశంలోని యువత కోసం గత తొమ్మిది సంవత్సరాలలో చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెప్పి ఉంటే బాగుండేదని కేటీఆర్ అన్నారు. ఒకవైపు దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం పెంచిన తన అసమర్ధ పాలనపై ప్రశ్నిస్తే పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవహేళన చేసిన మోదీ యువత గురించి మాట్లాడడం విడ్డూరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న విషయాన్ని దాచిపెట్టి, కేంద్ర ప్రభుత్వంలో దాదాపు 16 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను నింపకుండా, ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగాలను శాశ్వతంగా ప్రైవేటుపరం చేస్తున్న ప్రధానమంత్రి తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపైన మాట్లాడడం గురువింద సామెత కన్నా హీనంగా ఉందన్నారు. తెలంగాణ యువతకు లక్షలాది ఉద్యోగాలను అందించే అవకాశం ఉన్న ఐటిఐఆర్ ప్రాజెక్టును ప్రభుత్వంలోకి రాగానే రద్దు చేసిన మోదీ ఇక్కడి ఉన్నత విద్యావంతులకు చేసిన మోసాన్ని ఎన్నటికీ తెలంగాణ యువత మరిచిపోదని కేటీఆర్ పేర్కొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీలలోని ఖాళీలను ముందుగా భర్తీ చేయాలి..

రాష్ట్రంలోని యూనివర్సిటీల ఖాళీల గురించి మాట్లాడిన ప్రధాని, దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల ఖాళీలను ముందుగా భర్తీ చేయాలన్నారు కేటీ ఆర్. యూనివర్సిటీలలో ఖాళీల భర్తీ కోసం మా ప్రభుత్వ రూపొందించిన చట్టాన్ని, బీజేపీ నాయకురాలు, ప్రస్తుత గవర్నర్ తమిళసై తొక్కిపెట్టిన విషయంలో ప్రధానమంత్రి స్పందించి ఉంటే బాగుండేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ గురించి అసత్యాలు మాట్లాడిన ప్రధానమంత్రికి, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గురుకుల విద్యార్థి పైన 1,25,000 ఖర్చుతో అత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్న ప్రభుత్వం మాదని గుర్తుంచుకుంటే మంచిదని కేటీఆర్ హితవు పలికారు.

### మోదీ మాదిరిగా అనర్గళంగా అబద్ధాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలి..

నరేంద్ర మోదీ మాదిరిగా అనర్గళంగా అబద్ధాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధానమంత్రి మాటలు ఏమయ్యాయో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చి, 700 రైతుల మరణాలకు కారణమైన ప్రధానమంత్రి ఈరోజు వ్యవసాయ రంగం గురించి మాట్లాడడం దుర్మార్గం అన్నారు. తెలంగాణ వ్యవసాయ రంగం అన్ని సూచీల్లోనూ ముఖ్యంగా, ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి మొదలుకొని పెరిగిన విస్తీర్ణం, సాగునీటి విప్లవం, రైతు సంక్షేమ పథకాల వరకు ప్రతి అంశంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న విషయం ప్రధానమంత్రి మోదీ తెలుసుకుంటే మంచిది అని హితవు పలికారు. కార్పొరేట్ మిత్రులకు పన్నెండున్నర లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసిన ప్రధానమంత్రి దేశంలోని రైతుల రుణాలన్నింటిని మాఫీ చేసే అవకాశం ఉన్నా, ఎందుకు ఇప్పటిదాకా ఆ దిశగా నిర్ణయం తీసుకోలేదో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### ఆదివాసీ యువకుల ఉన్నత విద్యను తొక్కి పెట్టింది మోదీనే..

ఆదివాసీ గిరిజనుల సంక్షేమం గురించి ప్రస్తావించిన ప్రధానమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నప్పటికీ, పార్లమెంట్ సాక్షిగా దక్కిన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు వ్యవహారాన్ని కేంద్రం తొక్కిపెట్టి వేలాది మంది గిరిజన, ఆదివాసీ యువకుల ఉన్నత విద్య అవకాశాలను మోదీ ప్రభుత్వం దెబ్బతీసిన విషయం ప్రతి ఒక్క గిరిజన, ఆదివాసీ బిడ్డకు తెలుసన్నారు కేటీఆర్.

### మోదీ కుటుంబ, అవినీతి పాలన గురించి మాట్లాడటం దారుణం..

ప్రధానమంత్రి మోదీ కుటుంబ పాలన గురించి, అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించిన దానికంటే దారుణంగా ఉందన్నారు కేటీఆర్. బీజేపీలో అనేక రాష్ట్రాల్లోని నాయకుల కుటుంబ సభ్యులు, స్వయంగా తన కేబినెట్‌లోని మంత్రుల వరకు వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారే అనే విషయాన్ని ప్రధానమంత్రి గుర్తుంచుకుంటే మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా, తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి, వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ మాది అని కేటీఆర్ తెలిపారు.

### కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు భయపడే ప్రసక్తే లేదు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కార్యక్రమాల పైన కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో విచారణ చేపిస్తామంటూ ప్రధానమంత్రి అన్న మాటల పైన కేటీఆర్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు తాము భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి ఉడత ఊపులకు, పిట్ట బెదిరింపులతో కలవరపడే ప్రభుత్వం, నాయకత్వం మాది కాదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం మహాయజ్ఞంలా కృషిచేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మోదీ వచ్చింది శంకుస్థాపనలకా .. రాజకీయం చేయడానికా .. : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జులై 8:వరంగల్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రంగా ఖండించారు. అమెరికాలో ఉన్న ఆయన ఈ మేరకు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పదవి చేపట్టిన నాటి నుంచి మోదీ తెలంగాణ పై వ్యతిరేకతను నింపుకున్నారని ఆరోపించారు.

పునర్విభజన హామీలు నెరవేర్చకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చారా లేక రాజకీయం చేయడానికి వచ్చారా అంటూ మండిపడ్డారు. అసలు తెలంగాణకు ఏం చేశారు. వరంగల్ కు ఏం చేశారో చెప్పకుండా కేసీఆర్‌ను తిట్టడానికే వచ్చారా అంటూ ప్రశ్నించారు. కాజీపేట కు రిపేర్ ఫ్యాక్టరీ ఇచ్చి గుజరాత్ లోని దహోడ్ లో 20వేల కోట్లతో లోకోమోటివ్ ఫ్యాక్టరీ పెట్టుకున్నారని ఆరోపించారు.

వరంగల్ జిల్లాకు ట్రైబల్ యూనివర్సిటీ హామీని నెరవేర్చ కుండా ఏ మొహం పెట్టుకొని వరంగల్ కు వచ్చారని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉక్కు కర్మాగారం హామీ ఏమైందన్నారు. ఢిల్లీలో అవార్డులు ఇచ్చి తెలంగాణకు వచ్చి ప్రభుత్వాన్ని దూషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ వల్లే తెలంగాణలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. తెలంగాణ పథకాలకు పేర్లను మారుస్తూ యు పథకాలను ప్రారంభించడం తప్ప దేశానికి చేసిందేమి లేదని అన్నారు.

తెలంగాణ అభివృద్ధి ని మోదీ ప్రభుత్వం అడ్డుకుంటుందని దుయ్యబట్టారు. సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మోదీ ఆ ఆలయానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసింది సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ ను నాశనం చేయడమే కాకుండా లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్రం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని మంత్రి ఎర్రబెల్లి డిమాండ్ చేశారు.

## మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన పీవీ సింధు.. కెనడా ఓపెన్ సెమీస్‌కు దూసుకెళ్లిన భారత షట్లర్



న్యూఢిల్లీ, జులై 8: నిరుడు బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం నెగ్గిన అనంతరం స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోతున్న భారత స్టార్ షట్లర్ పీవీ సింధు.. కెనడా ఓపెన్‌లో దుమ్మురేపుతున్నది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నీలో ఈ హైదరాబాదీ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన భారత తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డుల్లోకెక్కిన సింధు.. పారిస్ (2024) ఒలింపిక్స్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. విశ్వ క్రీడా సమరానికి ఎంపికవ్వాలంటే.. ర్యాంకింగ్ టోర్నీలో పాల్గనడం తప్పనిసరి కాగా.. ఈ ఏడాది ఇప్పటి వరకు పెద్దగా ఆకట్టుకోలేకపోయిన సింధు.. తాజా కెనడా ఓపెన్‌లో విశ్వరూపం కనబరుస్తున్నది. శనివారం మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సింధు 21-13, 21-7తో ఫాంగ్ జైపై విజయం సాధించింది. ఫాంగ్‌తో సింధుకు ఇది నాలుగో మ్యాచ్ కాగా.. గత మూడింట్లో పరాజయం పాలైన తెలుగమ్మాయి.. తొలిసారి ఆమెను చిత్తుచేసింది.

గాయం నుంచి కొలుకున్న తర్వాత పూర్తి స్థాయిలో సత్తాచాటలేకపోతున్న సింధు.. క్వార్టర్ ఫైనల్లో విజృంభించింది. తొలి సెట్‌లో ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురవడంతో ఒక్కో పాయింట్ సాధిస్తూ ముందుకెళ్లిన సింధు.. 14-10తో ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోని ఈ తెలుగమ్మాయి అదే జోరు కొనసాగిస్తూ తొలి గేమ్ సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో ఫాంగ్‌కు ఏ మాత్రం అవకాశం ఇవ్వని సింధు వరుస పాయింట్లు ఖాతాలో వేసుకొని మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. సెమీఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ అకానె యామగుచి (జపాన్)తో సింధు అమీతుమీ తేల్చుకోనుంది. ముఖాముఖీలో 14-10తో యామగుచిపై సింధుదే పైచేయి అయినా.. వీరిద్దరి మధ్య జరిగిన చివరి మ్యాచ్‌లో జపాన్ ప్లేయర్ చేతిలో సింధు పరాజయం పాలైంది. మరోవైపు పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో భారత యువ షట్లర్ లక్ష్యసేన్ 21-8, 17-21, 21-10తో జూలియన్‌పై గెలిచి సెమీఫైనల్లో అడుగుపెట్టాడు.

## బోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తాం : మంత్రి తలసాని



హైదరాబాద్, జులై 8: ఈ నెల16 వ తేదీన నిర్వహించే ఓల్డ్ సిటీ ఆషాడ బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శనివారం ఓల్డ్ సిటీ కి చెందిన ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు 16 వ తేదీన జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలకు గత ప్రభుత్వాలు అరకొర ఏర్పాట్లు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ ఘనంగా నిర్వహిస్తూ వస్తుందని వివరించారు.

ఈ సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఆలోచనతో వివిధ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను విడుదల చేసిందని వివరించారు. ఓల్డ్ సిటీలో ని దేవాలయాలకు ఈ నెల 10, 11 తేదీల్లో ఆర్థిక సహాయం చెక్కులను అందజేస్తామని అన్నారు. ప్రయివేట్ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.

బోనాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. బోనాల ఉత్సవాల నిర్వహకులు ఏర్పాట్లపై అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు గాజుల అంజయ్య, రాకేశ్ తివారి, మధు యాదవ్, రాజరత్నం, సదానంద్ యాదవ్, మధు గౌడ్, హన్స్ రాజ్, వీరేంద్ర యాదవ్, గాజుల గబ్బర్, రాందేవ్ కుమార్ అగర్వాల్, మింటు తివారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి హోదాను దిగజార్చిన మోదీ : గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ, జులై 8:ప్రధాన మంత్రి మోదీ హన్మకొండ సభలో పచ్చి అపద్దలను మాట్లాడారు. ప్రధానమంత్రి హోదాలో ఉండి అసత్యాలు ప్రచారం చేయడం సబబు కాదు. ప్రధానమంత్రి హోదాను ఆయన దిగజార్చారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఫైర్ అయ్యారు. మోదీ విభజన హామీలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ హామీని తుంగలో తొక్కి, రైల్వే రిపేర్ షెడ్ కి ప్రారంభోత్సవం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేవలం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేసి బురద చల్లడానికే మోదీ ఢిల్లీ నుంచి వచ్చారు. ప్రధానమంత్రి హోదాలో రాష్ట్రానికి వచ్చిన మోదీ అసలు ఈ రాష్ట్రానికి ఏం చేశాం, ఏం చేయబోతున్నాం అని చెప్పలేక కేసీఆర్‌పై అవినీతి ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధిస్తుంటే మోదీ పాలనలో దేశం తిరోగమనంలో పయనిస్తున్న విమర్శించారు. దేశ జిడిపి రేట్ గణనీయంగా తగ్గింది. రూపాయి విలువ తగ్గింది. కేసీఆర్ పైన ఆరోపణలు చేసిన మోదీనే అవినీతికి ఆధ్యుడని ఆరోపించారు. దేశంలో అదాని చేస్తున్న అవినీతిలో ప్రధానమంత్రి మోదీ హస్తం ఉందన్నారు.

ఆయన సన్నిహితులు కాబట్టే మోసకారులకు 12 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేయించారని గుర్తు చేశారు. కేసీఆర్ పైన, ఆయన కుటుంబ సభ్యులపైన అవినీతి ఆరోపణలు చేయడం సూర్యునిపై ఉమ్మడం లాంటిదేనని పేర్కొన్నారు.

బిజెపి ప్రభుత్వంలో దేశంలో ప్రజాస్వామ్యం కూని అవుతోంది .సామాన్యులు నివసించలేని విధంగా నిత్యవసర ధరలు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు ,కుతంత్రాలు చేసిన బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరు. బిజెపి చేసే తప్పుడు ఆరోపణలకు తగిన సమయంలో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు మంత్రి వేముల భరోసా



నిజామాబాద్, జులై 8:నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి అండగా నిలిచారు. బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన తనుశ్రీ కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది.

ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా.. హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం 2లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేశారు. ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. నిరుపేదలమైన తమకు కిడ్నీ చికిత్స కోసం రూ. 2లక్షల ఎల్ఓసిని మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# సీసీ కెమెరాల నిఘాలో కేబుల్ బ్రిడ్జ్ .. సిపి సుబ్బారాయుడు



కరీంనగర్, జులై 8:కరీంనగర్ పట్టణంలో అత్యంత సుందరంగా, ఆకర్షణీయంగా సుమారు రూ.200 కోట్లతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి సీసీ కెమెరాల నిఘాలో ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు వెల్లడించారు. కేబుల్ బ్రిడ్జి కోసం ప్రత్యేక పోలీసులను నియమించి వారికి శనివారం వాహనాలు కేటాయించారు. అనంతరం మాట్లాడుతూ కరీంనగర్ పట్టణానికి మణిహారంగా ఉన్న కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన రోజు నుండే పట్టణ వాసులనే కాకుండా చుట్టుపక్కల వారిని కూడా విపరీతంగా ఆకర్షించడంతో ప్రజలు ప్రతిరోజు వేలాది మంది సందర్శించడం జరుగుతుందన్నారు. దీనివల్ల కేబుల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగడం, వేలాది మంది సందర్శకులు ప్రతి రోజు రావడం వల్ల ఇతర సమస్యలు వచ్చే అవకాశమున్నందున, వాటిని దృష్టిలో ఉంచుకొని కేబుల్ బ్రిడ్జి పోలీస్ ని నియమించడం జరిగిందన్నారు. కేబుల్ బ్రిడ్జి పోలీస్ కి ఒక ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందినీ, ఒక ఇన్నోవా వాహనము, రెండు మోటార్ సైకిల్ లతో పాటు ఇతర సామాగ్రిని అందించామన్నారు.

వీరు కేబుల్ బ్రిడ్జిపై పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా, అక్కడికి వచ్చే మహిళలు, బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వాహనాల రద్దీ పెరిగిన సమయంలో క్రమబద్ధీకరించుటకు, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ కి మణిహారంగా ఉన్న కేబుల్ బ్రిడ్జి పరిసరాలను ఆకర్షణీయంగా ఉంచవలసిన బాధ్యత సందర్శకులపై కూడా ఉన్నదన్నారు. కేబుల్ బ్రిడ్జి సందర్శించే వేలాదిమంది సందర్శకులు ఐస్ క్రీములు చార్ట్, ఇతర తినుబండారాలు తిని బ్రిడ్జి పైన పడివేయడం వల్ల చెత్త పేరుకుపోయి కేబుల్ బ్రిడ్జి ఆకర్షణ దెబ్బతినే అవకాశం ఉందన్నారు.. సందర్శకులు తిను బండారాలు మొదలైన వాటిని ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా చెత్త కోసం నిర్దేశించిన డస్ట్ బిన్లను మాత్రమే వినియోగించాలని, కేబుల్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ఉన్న బటర్ ఫ్లై ఐలాండ్, జంక్షన్ వద్ద ఉన్న ఐలాండ్ ఇతర ఐలాండ్ పైన ఫోటోలు దిగుతూ కనిపిస్తున్నారన్నారు. ఫోటోలు ఐలాండ్ పక్కన నిల్చుని దిగితే ఎవరికీ ఇబ్బంది ఉండదని, ఈ ఫోటోలు ఐలాండ్ పైకి ఎక్కి దిగడం వల్ల ఐలాండ్ ఆకర్షణ పోయే అవకాశం ఉందన్నారు.

సెల్ఫీలు, వీడియోలు, ఇంస్టాగ్రామ్ ల కోసం రీల్స్ చేయడం కూడా పరిపాటిగా మారిపోయిందన్నారు. ఈ సంతోషంలో ఆదమరిచి సెల్ఫీలు, ఫోటోలు దిగే క్రమంలో ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా ఉందన్నారు. యువకులు మోటార్ సైకిళ్లను సరదా కోసం వేగంగా నడిపితే సందర్శకులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తోపుడు బల్లు, ఐస్ క్రీమ్ బళ్లు, చాట్ మొదలైన బండ్లు కేబుల్ బ్రిడ్జి పైకి వెళ్లడం వల్ల సందర్శకులకు, బ్రిడ్జి పై నుండి వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని, తోపుడు బండ్లు బ్రిడ్జి పైకి అనుమతించబడవన్నారు. కేబుల్ బ్రిడ్జి పరిసరాలు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నవని ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి తప్పుడు పనులకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించి వాహనాలు నడపడం, విన్యాసాలకు పాల్పడే వారి వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ తులా శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోను వైసీపీకి పొత్తు ఉండదు

## -పొత్తులపై మంత్రి బొత్స సత్యానారాయణ కీలక వ్యాఖ్యలు

విజయనగరం జూలై 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పొత్తులపై మంత్రి బొత్స సత్యానారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోను వైసీపీకి పొత్తు ఉండదని స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గెలవలేమన్న భయమున్న వారికే పొత్తులు అవసరమని చెప్పుకొచ్చారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధే వైసీపీ నినాదమన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీల పేరుతో కంపెనీలు బ్లాక్మైల్కు దిగుతున్నాయన్నారు. వ్యాపారాలు అంటే లాభాలూ ఉంటాయి, నష్టాలూ ఉంటాయన్నారు. లాభాలు వచ్చినప్పుడు కంపెనీలు ప్రభుత్వానికి ఏమైనా ఇచ్చాయా అని మంత్రి బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు.కాగా... బీజేపీ- వైసీపీ ఒక్కటే అని ప్రచారం జరుగుతున్న సమయంలో ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా వైసీపీపై విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. బీజేపీ ఆరోపణలపై వైసీపీ నేతలు కూడా అంతేస్థాయిలో స్ట్రాంగ్ కౌంటర్లు కూడా ఇచ్చారు. ఈ క్రమంలో పొత్తులపై మంత్రి బొత్స చెప్పి విధంగా రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందా అనేది వేచి చూడాలి.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు మంత్రి వేముల భరోసా



నిజామాబాద్, జులై 8:నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి అండగా నిలిచారు. బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన తనుశ్రీ కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది.

ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా.. హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం 2లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేశారు. ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. నిరుపేదలమైన తమకు కిడ్నీ చికిత్స కోసం రూ.2లక్షల ఎల్ఓసిని మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.


# సీసీ కెమెరాల నిఘాలో కేబుల్ బ్రిడ్జ్ .. సిపి సుబ్బారాయుడు



కరీంనగర్, జులై 8: కరీంనగర్ పట్టణంలో అత్యంత సుందరంగా, ఆకర్షణీయంగా సుమారు రూ.200 కోట్లతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి సీసీ కెమెరాల నిఘాలో ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు వెల్లడించారు. కేబుల్ బ్రిడ్జి కోసం ప్రత్యేక పోలీసులను నియమించి వారికి శనివారం వాహనాలు కేటాయించారు. అనంతరం మాట్లాడుతూ? కరీంనగర్ పట్టణానికి మణిహారంగా ఉన్న కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన రోజు నుండే పట్టణ వాసులనే కాకుండా చుట్టుపక్కల వారిని కూడా విపరీతంగా ఆకర్షించడంతో ప్రజలు ప్రతిరోజు వేలాది మంది సందర్శించడం జరుగుతుందన్నారు. దీనివల్ల కేబుల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగడం, వేలాది మంది సందర్శకులు ప్రతి రోజు రావడం వల్ల ఇతర సమస్యలు వచ్చే అవకాశమున్నందున, వాటిని దృష్టిలో ఉంచుకొని కేబుల్ బ్రిడ్జి పోలీస్ ని నియమించడం జరిగిందన్నారు. కేబుల్ బ్రిడ్జి పోలీస్ కి ఒక ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందినీ, ఒక ఇన్నోవా వాహనము, రెండు మోటార్ సైకిల్ లతో పాటు ఇతర సామాగ్రిని అందించామన్నారు.

వీరు కేబుల్ బ్రిడ్జిపై పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా, అక్కడికి వచ్చే మహిళలు, బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వాహనాల రద్దీ పెరిగిన సమయంలో క్రమబద్ధీకరించుటకు, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ కి మణిహారంగా ఉన్న కేబుల్ బ్రిడ్జి పరిసరాలను ఆకర్షణీయంగా ఉంచవలసిన బాధ్యత సందర్శకులపై కూడా ఉన్నదన్నారు. కేబుల్ బ్రిడ్జి సందర్శించే వేలాదిమంది సందర్శకులు ఐస్ క్రీములు చార్ట్, ఇతర తినుబండారాలు తిని బ్రిడ్జి పైన పడివేయడం వల్ల చెత్త పేరుకుపోయి కేబుల్ బ్రిడ్జి ఆకర్షణ దెబ్బతినే అవకాశం ఉందన్నారు.. సందర్శకులు తిను బండారాలు మొదలైన వాటిని ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా చెత్త కోసం నిర్దేశించిన డస్ట్ బిన్లను మాత్రమే వినియోగించాలని, కేబుల్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ఉన్న బటర్ ఫ్లై ఐలాండ్, జంక్షన్ వద్ద ఉన్న ఐలాండ్ ఇతర ఐలాండ్ పైన ఫోటోలు దిగుతూ కనిపిస్తున్నారన్నారు. ఫోటోలు ఐలాండ్ పక్కన నిల్చుని దిగితే ఎవరికీ ఇబ్బంది ఉండదని, ఈ ఫోటోలు ఐలాండ్ పైకి ఎక్కి దిగడం వల్ల ఐలాండ్ ఆకర్షణ పోయే అవకాశం ఉందన్నారు.

సెల్ఫీలు, వీడియోలు, ఇంస్టాగ్రామ్ ల కోసం రీల్స్ చేయడం కూడా పరిపాటిగా మారిపోయిందన్నారు. ఈ సంతోషంలో ఆదమరిచి సెల్ఫీలు, ఫోటోలు దిగే క్రమంలో ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా ఉందన్నారు. యువకులు మోటార్ సైకిళ్లను సరదా కోసం వేగంగా నడిపితే సందర్శకులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తోపుడు బల్లు, ఐస్ క్రీమ్ బళ్లు, చాట్ మొదలైన బండ్లు కేబుల్ బ్రిడ్జి పైకి వెళ్లడం వల్ల సందర్శకులకు, బ్రిడ్జి పై నుండి వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని, తోపుడు బండ్లు బ్రిడ్జి పైకి అనుమతించబడవన్నారు. కేబుల్ బ్రిడ్జి పరిసరాలు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నవని ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి తప్పుడు పనులకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించి వాహనాలు నడపడం, విన్యాసాలకు పాల్పడే వారి వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ తులా శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


# మోదీ ఇంటిపేరు కేసులో రాహుల్ గాంధీ కి గుజరాత్ హైకోర్టులో ఎదురు దెబ్బ

## హైకోర్టు కీలక వ్యాఖ్యలు

అహ్మదాబాద్ జూలై 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : 'మోదీ ఇంటిపేరు' కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కి గుజరాత్ హైకోర్టులో ఊరట లభించలేదు. సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు తోసిపుచ్చింది. సూరత్ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఆయన దోషి అని ఇచ్చిన తీర్పు అమలును నిలిపేసేందుకు కూడా నిరాకరించింది. దీంతో ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇక ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి ఉంటుంది. హైకోర్టు నిర్ణయంతో రాహుల్ గాంధీపై లోక్సభ సభ్యత్వానికి అనర్హత కొనసాగుతుంది. ఆయన ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఉండదు. ఇదిలావుండగా, ఏఐసీసీ ప్రధాన కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

సెషన్స్ కోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ అపీలును విచారించిన హైకోర్టు తీర్పు చెప్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీపై ప్రస్తుత కేసు మాత్రమే కాకుండా మరికొన్ని ఇతర కేసులు కూడా దాఖలయ్యాయని తెలిపింది. వీర్ సావర్కర్ మనుమడు దాఖలు చేసిన కేసు అటువంటి వాటిలో ఒకటి అని గుర్తు చేసింది. ఆయనపై ఎనిమిది క్రిమినల్ పరువు నష్టం కేసులు నమోదై, విచారణలో ఉన్నాయని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, ఆయనను దోషిగా నిర్ధరిస్తూ ఇచ్చిన తీర్పు ఏ విధంగానూ అన్యాయమైనది కాదని, ఈ తీర్పులో జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని స్పష్టం చేసింది. గాంధీ అపీలును దానిలోని యోగ్యతల ఆధారంగా సాధ్యమైనంత త్వరగా విచారించి, తీర్పు చెప్పాలని సెషన్స్ కోర్టును ఆదేశించింది.

2019లో జరిగిన లోక్సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని కోలార్లో బహిరంగ సభలో మాట్లాడుతూ, దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గుజరాత్కు చెందిన పూర్ణేశ్ మోదీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో ఆయన దోషి అని కోర్టు 2023 మార్చి 23న తీర్పు చెప్పింది, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దోషిగా నిర్ధరణ అయిన వ్యక్తి చట్టసభల సభ్యునిగా కొనసాగడానికి చట్టం అంగీకరించదు కాబట్టి ఆయన వయనాడ్ లోక్సభ సభ్యత్వానికి అనర్హుడని లోక్సభ సచివాలయం మార్చి 24న ప్రకటించింది. ఈ కోర్టు తీర్పు అమలును నిలుపుదల చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ సూరత్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ను సెషన్స్ కోర్టు ఏప్రిల్ 20న తిరస్కరించింది. దీంతో ఆయన ఏప్రిల్ 25న గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయనకు తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. వేసవి సెలవుల తర్వాత తీర్పు చెబుతామని తెలిపింది.

# 73 గిగా వాట్లు దాటిన ఎన్టిపిసి గ్రూప్ వ్యవస్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం

న్యూఢిల్లీ, జులై 8:భారతదేశంపు అగ్రగామి సమగ్ర విద్యుత్ ఉత్పత్తిదారు అయిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టిపిసి) విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 73,024 మెగావాట్లకు చేరుకుంది. ఇందులో ఎన్టిపిసికి చెందిన పవర్ ప్లాంట్ల స్థాపిత సామర్థ్యం 57,038 మెగావాట్లు. ఎన్టీపిసి అనుబంధ సంస్థలు మరియు జాయింట్ వెంచర్ల యాజమాన్యంలోని ప్లాంట్ల సామర్థ్యం 15,986 మెగావాట్లుగా నిలిచింది. బీహార్లోని బార్హ్ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ యొక్క స్టేజ్-ఎ (3 లీ 660 మెగావాట్లు) యొక్క 660 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్-2 ప్రారంభించడంతో సమూహం యొక్క మొత్తం సామర్థ్యం 73 గిగా వాట్లు దాటింది. ఇందులో 50 ఎన్టిపిసి స్టేషన్లు (26 బొగ్గు ఆధారిత స్టేషన్లు, 7 గ్యాస్ ఆధారిత స్టేషన్లు, 1 హైడ్రో స్టేషన్, 16 పునరుత్పాదక ఇంధన ఆధారిత స్టేషన్లు) మరియు జాయింట్ వెంచర్లు మరియు అనుబంధ సంస్థల ద్వారా 39 స్టేషన్లు (9 బొగ్గు ఆధారిత, 4 గ్యాస్ ఆధారిత, 8 హైడ్రో మరియు 18 పునరుత్పాదక శక్తి ఆధారితమైనవి. స్టేషన్లు) ఉన్నాయి. దేశానికి విశ్వసనీయమైన మరియు సరసమైన విద్యుత్ను అందించాలనే ఎన్టిపిసి నిబద్ధతను ఈ సాఫల్యం బలపరుస్తుంది. ఇంకా, 2032 నాటికి 60,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి కంపెనీ కట్టుబడి ఉంది. ఎన్టిపిసి భారతదేశపు అతిపెద్ద సమీకృత పవర్ యుటిలిటీ, ఇది దేశ విద్యుత్ అవసరాలలో 1/4 వంతును అందిస్తుంది. థర్మల్, హైడ్రో, సోలార్ మరియు విండ్ పవర్ ప్లాంట్ల యొక్క విభిన్న పోర్ట్ఫోలియోతో, కంపెనీ ఉత్తమ పద్ధతులను అవలంబించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు పచ్చటి భవిష్యత్తు కోసం స్వచ్ఛమైన ఇంధన సాంకేతికతలను స్వీకరించడానికి కట్టుబడి ఉంది.

# చిప్ప కూడున్న తిన్న దొంగను మనం ఆంధ్రాకు ముఖ్యమంత్రిని చేసేశాం

## -మాజీ కేంద్ర మంత్రి అశోక్గజపతిరాజు

విజయనగరం జూలై 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్గజపతిరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ బస్సు యాత్రలో పాల్గొన్న అశోక్గజపతిరాజు జగన్ గురించి ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "చంచల్ గూడ జైలు నుంచి ఉత్తర కోస్తా జిల్లాలకు జగన్ రెడ్డి ట్రాన్సఫర్ పెట్టుకున్నారట.!. జైల్లో చిప్ప కూడున్న తిన్న దొంగను మనం ఆంధ్రాకు ముఖ్యమంత్రిని చేసేశాం. అభివృద్ధి చేసేశాం అని చెబుతున్న వైసీపీ నేతల చేష్టలు ఏంటో మనకు తెలియవా.!" అని అశోక్గజపతిరాజు విమర్శించారు. ఆర్థిక నేరాలకు పాల్పడి, పదహారు నెలలు జైల్లో మగ్గిన దొంగను ముఖ్యమంత్రి చేసిన రాష్ట్ర ప్రజలంతా నేడు నరకాన్ని చూస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్గజపతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్ అంటూ తండ్రి ఫొటోను అడ్డం పెట్టుకుని వచ్చిన ఆయన నేడు అన్నివర్గాల ప్రజలకు నరకం చూపిస్తున్నారని అన్నారు. భవిష్యత్కు గ్యారెంటీ బస్సుయాత్ర తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ సారధ్యంలో రాజాంలో శుక్రవారం మొదలైంది. కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపైనా నిప్పులు చెరిగారు. బెయిల్పై చంచల్గుడా జైలు నుంచి వచ్చిన ఆయన తిరిగి విశాఖ జైలుకు వెళ్లేందుకు సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న జగన్రెడ్డి మోదీ కాళ్లముందు మెడలు వంచడం ద్వారా తెలుగుజాతి గౌరవాన్ని మంటకలుపుతున్నారని విమర్శించారు. ప్రశ్నించే ధైర్యం ఆయనతో పాటు మంత్రులకూ లేదన్నారు. కేసులకు భయపడొద్దని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ధైర్యాన్నిచ్చారు.

# హైదరాబాద్లో పలు ప్రాంతాల్లో వర్షం..

హైదరాబాద్, జులై 8:హైదరబాద్లో ఇవ్వాల (శనివారం) సాయంత్రం నుంచి మోస్తరు జల్లులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి, చిరుజల్లులు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల భారీగా వాన పడుతున్నట్టు సమాచారం అందుతోంది. హైదరాబాద్లోని కూకట్పల్లి, హైదర్నగర్, మూసాపేట, అల్విన్ కాలనీ, కేపీహెచ్బీ కాలనీ, కుషాయిగూడ, కాప్రా, ఏఎస్రావు నగర్, నిజాంపేట, బాచుపల్లి, ప్రగతినగర్లో వర్షం పడుతోంది. వాన రావడంతో వాహనదారులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. వర్షానికి సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు స్మార్ట్ ఫోన్లకు మెస్సేజ్ ద్వారా అలర్ట్ చేశారు.






# విద్యుత్ఘాతంతో వృద్ధుడు మృతి

నిజామాబాద్, జులై 8: పశువులకు పచ్చి గడ్డి కోస్తుండగా జరిగిన విద్యుత్ ప్రమాదానికి గురై మంగలి నడిపి గంగారం (60) అనే వృద్ధుడు మృత్యువాత పడ్డ సంఘటన సిరికొండ మండలం కొండూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సిరికొండ ఎస్సై నరసింహులు అందించిన వివరాల ప్రకారం? కొండూర్ గ్రామానికి చెందిన మృతుడు మంగలి నడిపి గంగారం తన సొంత పొలం వద్ద పశువుల కోసం పచ్చిగడ్డి కోస్తుండగా బోరు మోటారుకు విద్యుత్ సరపరా చేసే వైర్ గడ్డి కొస్తున్న సమయంలో గడ్డితో పాటు విద్యుత్ వైర్ ను కోయడం వల్ల జరిగిన విద్యుత్ ప్రమాదంలో గంగారం మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు.

మృతుడికి భార్య లక్ష్మి, మురళి, జనార్దన్ అనే ఇద్దరు కుమారులు ఉన్నట్లు ఎస్సై వివరించారు. మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పంచనామా నిమిత్తం నిజామాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల ఆశయాలు నెరవేర్చుటకు అధికారులు సహకరించాలి-రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



హైదరాబాద్ జూలై 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: విద్యానగర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం భవన్లో స్వాతంత్ర సమరయోధుల ఆశయాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో స్వాతంత్ర సమరయోధుడి పది ఎకరాల భూమి సమస్యను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరిసత్యనారాయణగౌడ్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ మనకు స్వాతంత్రం తీసుకొచ్చిన స్వతంత్ర సమరయోధులను గౌరవించి అట్టి ఆశయాలను నెరవేర్చుటకై ముందుకు వచ్చిన స్వతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు కోవూరి మొగులయ్య గౌడ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆశయాలకు అనుగుణంగా సదాశివపేట తాసిల్దార్,, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ యంత్రాగం సహకరించి తెలంగాణ రాష్టానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ముందుకు కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా స్వతంత్ర సమరయోధుడు యొక్క విలువలపట్ల అవగాహన లేకుండా మూర్ఖత్వంతో మేదిలే ప్రభుత్వ అధికారులను ఈ యొక్క సమాజం మరియు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ క్షమించని విధంగా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. మరియు స్వతంత్ర సమరయోధుడు కలలుగన్న ఆశలకు అనుగుణంగా పనిచేసే అవకాశం రావడం గొప్ప పనిగా భావించి ప్రభుత్వ అధికారులు మెదలాలని కొనియాడారు. ఈ యొక్క సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఉదయ్ కుమార్, అంజి, సతీష్, రామకృష్ణ మరియు అధిక సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మరిపించి...మురిపించారు...ప్రజల గుండెల్లో నిలిచారు...!

- అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్ దే
- ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ కావాలి
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే మన లక్ష్యం
- రాజశేఖర్ రెడ్డిజయంతివేడుకల్లోమాజీఎంపీపొంగులేటి



ఖమ్మం, జులై 8: (నేటినిజం ప్రతినిధి): డబుల్ బెడ్ రూమ్ ఇళు ...విత ంతు ...అన రా పెన్షన్లు...104...ఆరోగ్య శ్రీ...ఫీజు రియంబర్స్ మెంట్... రుణమాఫీ... లాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడి గుండెల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంతమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనని అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని మరిపించి...మురిపించేలా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని ధంసలాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమమైన ముఖ్యమంత్రులు అనగానే కేవలం ఇద్దరు పేర్లు మాత్రమే వినిపిస్తాయన్నారు. ఒకరు నందమూరి తారక రామారావు కాగా, మరొకరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైఎస్ చనిపోయి ఏళ్లు గడిచిన నేటికి ప్రజలు స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన మంచి పనుల ద్వారా మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. రాబోవు కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం, నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎం.డి. ముస్తఫా, మియాభాయ్, ఇమామ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, బోడా శ్రావణ్ కుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, చావా శివరామకృష్ణ, పల్లె బోయిన చంద్రయ్య యాదవ్, దుంపల రవికుమార్, చెల్లా రామకృష్ణా రెడ్డి, కె .వి. చారి, మందడపు నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, వేముల సీత, శ్రీ కళా రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తాళ్లూరి రాము, ఎయిర్ టెల్ నరసింహారావు, ఉమ్మినేని కృష్ణ, కొడాలి గోవిందరావు, వట్టికూటి సైదులు గౌడ్, కరాటే వేణు, ఉపేందర్, యువనేత గోపి, ఆటో ప్రసాద్, ఎ.వి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ వెబ్ సైట్ లో ఆలయాల సమాచారం అప్ లోడ్ చేయాలి : జేఈవో

తిరుపతి, జులై 8: టీటీడీ వెబ్ సైట్ లో స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాల సమాచారం అప్ లోడ్ చేయాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆలయాల డిప్యూటీ ఈవోలు, ఇతర అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల సందర్శనకు వచ్చే భక్తుల సౌలభ్యం కోసం ఆయా ఆలయాల స్థల పురాణం, దూరం, వీటికి సంబంధించిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆలయాల విశిష్టతపై వివిధ భాషల్లో సంక్షిప్త సమాచారం పొందుపరచాలన్నారు. ఇందుకోసం ఐటీ, పీఆర్వో విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. త్వరలో వెబ్ సైట్లో ఆలయాల సమాచారం , సేవలు, దర్శన వేళలు ఆలయాల్లో భక్తులకు ఉన్న సదుపాయాలు, తదితర విషయాలను ఉంచాలని ఆదేశించారు. ఎస్వీ బీసీతో సమన్వయం చేసుకుని ఆలయాల సమాచారానికి సంబంధించిన ప్రోమోలు విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

భక్తుల కనీస అవసరాలైన తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. నగరి, నారాయణవనం, బుగ్గ ఆలయాల కు టూరిజం బస్సులు వచ్చేలా ఆయా అధికారులతో చర్చించాలని వివరించారు. రిషికేష్, కురుక్షేత్ర, కన్యాకుమారి ఆలయాల అధికారులు కూడా ఆయా రాష్ట్రాల టూరిజం అధికారులతో మాట్లాడి ఆలయాల ప్రాశస్త్యాన్ని తెలియజేసి యాత్రికుల బస్సులు ఆలయానికి వచ్చేలా చూడాలన్నారు. కొత్తగా నిర్మించిన రంపచోడవరం, సీతంపేట, జమ్ములాంటి ఆలయాల్లో భక్తుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# పేదల ప్రాణాలు కాపాడుతున్న సీఎంఆర్ఎఫ్ : మంత్రి కొప్పుల



జగిత్యాల, జులై 8: ముఖ్యమంత్రి సహాయ నిధి ఓపుణ్య కార్యక్రమం అని, అనేకమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడుతుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లాలోని ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 139 మంది లబ్ధిదారులకు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మంది పేద ,మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంగా మారిందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గం లో అఓఖఈ ద్వారా 27 వేల మందికి దాదాపు 69 కోట్ల రూపాయలు, ఊఅ ద్వారా 381 మందికి 5 కోట్ల రూపాయల చెక్కులను మంజూరు చేశామన్నారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా పప్పులవేణుగోపాల్



ఖమ్మం, జులై 8: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఖమ్మం. తిరుమలయపాలెం పాఠశాలలు ప్రారంభం అయిన తర్వాత మొదటి ఉపాధ్యాయుల మరియు పిల్లల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు నుంచి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పేరెంట్స్ కమిటీ వేయడం జరిగింది. కమిటీ ప్రెసిడెంట్ గా పప్పుల.వేణుగోపాల్, జనరల్ సెక్రటరీగా కె.నవీన్ కుమార్, కె.రవి, యమ్.నాగేశ్వరరావు దార సురేష్, ఇతర సభ్యులు మొత్తం పన్నెండు మందిని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అనంతరం ప్రిన్సిపాల్ అర్జున్ మాట్లాడుతూ....ప్రధానంగా వున్న తాగునీటి సమస్యను తొందరగా పరిష్కరించుకోవాలని అలాగే పిల్లల తల్లి తండ్రులు వస్తే తప్ప విద్యార్థులను ఇంటికి పంపించమని, పిల్లలకు ఏదైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వుంటే ముందే చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి. బోస్, ఉపాధ్యాయులు నాగరాజు, వాసుదేవ్, మురళి, నాగమణి, స్రవంతి, ఉమా మహేశ్వరి, నాగ సత్యవతి, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బేయర్ సహకారంతో 'ఏ టి ఎల్ ఇండస్ట్రీ విజిట్' ను ప్రారంభించిన అటల్ ఇన్నోవేషన్ మిషన్

న్యూఢిల్లీ, జులై 8:భారత్ లో అత్యధిక వృద్ధి చెందుతున్న రంగాల్లో తయారీ రంగం ఒకటిగా అవిర్భవించింది. గౌరవ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారతదేశాన్ని ఉత్పాదక కేంద్రంగా ప్రపంచ పటంలో నిలిపేందుకు, భారత ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ గుర్తింపును ఇవ్వడానికి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జాతీయ తయారీ విధానం వంటి భారత ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా భారతదేశం క్రమంగా పరిశ్రమ 4.0 మార్గంలో పురోగమిస్తోంది. నేడు ఉపయోగించే ఆధునిక సాంకేతికతలు , తయారీ ప్రక్రియలతో పాఠశాల విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం చాలా ముఖ్యం.

పారిశ్రామిక సందర్శనలు ఎల్లప్పుడూ ఉన్నత విద్యా సంస్థల విద్యా పాఠ్యప్రణాళికలో ఒక ముఖ్యమైన భాగం, ఈ చొరవ ద్వారా అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎఐఎం) , బేయర్ పరిశ్రమలో ఉపయోగించే ఆధునిక తయారీ పద్ధతులు సాంకేతికతలను విద్యార్థులకు పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎఐఎం ) బేయర్ సహకారంతో గుజరాత్ లో వాపిలోని బేయర్ తయారీ కేంద్రంలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కింద ప్రత్యేక పరిశ్రమ సందర్శన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

విద్యార్థులను ఆధునిక కర్మాగారాలకు బహిర్గతం చేయడం వెనుక ఉన్న హేతుబద్ధతను నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ చింతన్ వైష్ణవ్ వివరిస్తూ, ''తయారీ విధానానికి ఊతం ఇవ్వడానికి , దాని సామర్థ్యాన్ని గుర్తించడానికి ప్రజలలో అవగాహన తీసుకురావడం చాలా ముఖ్యం. బేయర్ తో ఈ చొరవ అటల్ టింకరింగ్ ల్యాబ్స్ లోని యువ మేధస్సు లను తయారీ వైపు ప్రేరేపించడానికి సహాయపడుతుంది. ఇది భారతదేశం ఆర్థిక ప్రపంచ శక్తిగా ఎదగడానికి చిన్న చిన్న అడుగులు వేయడానికి సహాయపడుతుంది.

వివిధ అటల్ ఇన్నోవేషన్ మిషన్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి బేయర్ 2021 నుండి నీతి ఆయోగ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. సైన్స్ ఆధారిత అభ్యసనను ప్రోత్సహించడానికి, బలోపేతం చేయడానికి, బేయర్ ఏడు రాష్ట్రాల్లో మొత్తం 125 ఎటిఎల్ పాఠశాలలను దత్తత తీసుకుంది. తరువాతి దశలో దత్తత తీసుకున్న 50 పాఠశాలలూ వైవిధ్యం , చేరిక , మహిళా సాధికారత పట్ల బేయర్ నిబద్ధతకు అనుగుణంగా ఉన్న బాలికల పాఠశాలలు.

గత ఏడాదిన్నర కాలంలో బేయర్ తన భాగస్వాముల సహకారంతో సుమారు 150 మంది ఎటిఎల్ కోఆర్డినేటర్లకు ఎటిఎల్ కరిక్యులమ్ పై శిక్షణ ఇచ్చింది.

వాస్తవ ప్రపంచ సవాళ్లకు సృజనాత్మక పరిష్కారాలను రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి 6 నుండి 12 తరగతులలో 20,000 మందికి పైగా విద్యార్థులను ప్రయోగాత్మక , గేమిఫైడ్ టెక్నాలజీల ద్వారా సిద్ధం చేశారు.

విద్యార్థులను పరిశ్రమ వైపు ఆకర్షించడానికి ఎఐఎమ్ ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించడంతో, బేయర్ ఈ కార్యక్రమంలో అగ్రగామి పరిశ్రమ భాగస్వామిగా ఉండటానికి ఎఐఎమ్ తో కలిసి పనిచేస్తోంది. టెక్నాలజీ, ఆటోమేషన్ , ఇన్నోవేషన్ పరిశ్రమ ద్వారా ఎలా ఉపయోగించబడుతున్నాయో ప్రత్యక్షంగా పరిచయం చేయడానికి వాపి, శామిర్పేట , చండిప్ప , బెంగళూరులో తన తయారీ , ఉత్పత్తి ప్లాంట్లు , పరిశోధన కేంద్రాలను ఎటిఎల్ విద్యార్థుల కోసం తెరిచింది.

విద్యార్థుల ఫ్యాక్టరీ సందర్శనపై బేయర్ దక్షిణాసియా కంట్రీ గ్రూప్ హెడ్ కమ్యూనికేషన్స్, పబ్లిక్ అఫైర్స్, సస్టెయినబిలిటీ అండ్ సిఎస్ఇ రచనా పాండా మాట్లాడుతూ, " బేయర్ 125 సంవత్సరాలకు పైగా భారతదేశ వృద్ధి ప్రయాణంలో భాగస్వామ్యం కలిగి ఉంది, స్థిరమైన సాంకేతిక ఆవిష్కరణల ద్వారా రైతుల ఆదాయాలు, ఆహార భద్రత, మిలియన్ల మంది భారతీయులకు ఆరోగ్య సంరక్షణ అవకాశాలను కల్పించింది " అన్నారు. మన జీవితాలను మెరుగుపరచడానికి సైన్స్ ను ఉపయోగించాలని బలంగా విశ్వసించే సంస్థగా, అటల్ ఇన్నోవేషన్ మిషన్ పై నీతి ఆయోగ్ తో బేయర్ సహకారం మన యువతలో సృజనాత్మకత , వ్యవస్థాపకత ల సంస్కృతిని సృష్టించడానికి , ప్రోత్సహించడానికి ఒక ప్రయత్నం. ఈ భాగస్వామ్యంలో తదుపరి దశగా, బేయర్ ఇప్పుడు తన ప్రపంచ స్థాయి తయారీ సౌకర్యాన్ని సందర్శించడానికి, విషయాలు తెలుసుకోవడానికి విద్యార్థులను ఆహ్వానిస్తోంది. ఈ అద్భుతమైన చొరవను ప్రారంభించడానికి వాపిలోని తయారీ కర్మాగారం అనువైన ప్రదేశం, ఎందుకంటే ఈ ప్లాంట్ "మేక్ ఇన్ ఇండియా" నైతికతకు చిహ్నంగా ఉండటమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బేయర్ కార్యకలాపాలకు గర్వించదగిన సరఫరాదారు. ఇది నిజంగా 'మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్'

21వ శతాబ్దంలో విద్యార్థుల అభ్యసన ప్రక్రియల్లో సమూలమైన, విప్లవాత్మకమైన మార్పు అవసరం. ప్రతిరోజూ, పరిశ్రమ కొత్త సాంకేతిక జోక్యాలు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న తయారీదారులను సృష్టించడానికి విద్యా వ్యవస్థను సవాలు చేస్తాయి. అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఎటిఎల్) కార్యక్రమం ఒక జాతీయ ఉద్యమంగా మారింది, ఇది భారతదేశ విద్యా పర్యావరణ వ్యవస్థను విప్లవాత్మకంగా మారుస్తోంది, దాని లక్ష్యాలు , దార్శనికత జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఇపి) తో పటిష్టంగా ముడిపడి ఉన్నాయి.

ఎడ్యుకేషనల్ టూర్ ల ద్వారా ఇంటరాక్టివ్ లెర్నింగ్ కోసం కృషి చేసే ఇండస్ట్రియల్ విజిట్ లాంచ్ లో గుజరాత్ కు చెందిన ఎటిఎల్ విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. వారు బేయర్ - వాపి ప్లాంట్ ను సందర్శించారు. సైద్ధాంతిక, ఆచరణాత్మక అభ్యాసం మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించడంలో సహాయపడే ఇటువంటి చొరవ గురించి వారు ఆసక్తిని వ్యక్తం చేశారు.ఈ సెషన్ కు మొత్తం 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. బేయర్ తో వాపిలో ప్రారంభించిన మొదటి విద్యా - పారిశ్రామిక సందర్శనలతో, విద్యార్థులకు ప్రపంచ స్థాయి తయారీ వ్యవస్థలకు, పరిశ్రమలలో ఉపయోగించే ఆధునిక తయారీ పద్ధతులు , సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయడానికి ఎఐఎమ్ దేశవ్యాప్తంగా ఈ సందర్శనలను కొనసాగిస్తుంది.






# ప్రతి మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం : మంత్రి చామకూర మల్లారెడ్డి

హైదరాబాద్, జులై 8: ఘట్‌కేసర్, జూన్ 7: మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ల అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక ఫండ్, ఆర్అండ్‌బీ నిధులు సుమారు రూ. 92 లక్షలతో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 4,11,13,14 వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రస్తుతం నగరం విస్తరించడంతో నగర జనాభా ఎక్కువ శాతం శివారు మున్సిపాలటీల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ.. సీఎం కేసీఆర్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. అనంతరం డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద ఏర్పాటు చేసిన నీటి సంపును ఆయన ప్రారంభించారు.

ప్రభుత్వం పేద మహిళల ఉపాధికి ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. అలాగే న్యాక్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. మేడ్చల్ నియోజకవర్గంలో దాదాపు 2వేల మంది పేద మహిళా కుటుంబాలకు కుట్టు మిషన్‌లో శిక్షణ ఇచ్చి, అనంతరం కుట్టు మిషన్లను ఉచితంగా అందజేయనున్నట్లు వివరించారు. ఘట్‌కేసర్ సెంటర్‌లో ప్రస్తుతం 30 మందికి మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. న్యాక్ డైరెక్టర్ ఎం.రాజిరెడ్డి, ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, కమిషనర్ వేమనరెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, రైతు సొసైటీ చైర్మన్ ఎస్ .రాంరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ, జాంగీర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురువయ్యమృతికి నివాళులర్పించిన పరికపల్లి శ్రీనివాస్



ఖమ్మం, జులై 8: (నేటినిజం ప్రతినిధి ): కొనిజర్లమండలం పెద్దమునగాల గ్రామ పంచాయితీకి చెందిన ఇలపోగు గురవయ్య మృతి చెందారు, వారి పార్థీవదేహానికి నివాళులర్పించిన సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...గురవయ్య నిరుపేద కుటుంబమని చాలా మంచివాడని మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేగల కిరణ్, వార్డ్ మెంబర్ పల్లేకంటి నరేష్, ఇలపోగు వెంకటేశ్వర్లు, దున్నోహన్, తిరుపతిరావు, శ్రీను, నవీన్, రాజా, పిచ్చయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

# మాజీ సైనికులకు ఇండ్ల స్థలాలు ఇప్పించి ఆదుకోవాలి

-ప్రభుత్వానికి మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రంగయ్య గౌడ్ విజ్ఞప్తి



హైదరాబాద్ జులై 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : దేశ భద్రతలో కీలక భూమిక పోషించి పదవి విరమణ పొందిన సైనికులకు ఇండ్ల స్థలాలు ఇప్పించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అమ్మిక రంగయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సైనికుల కుటుంబ సభ్యులతో కలసి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ శివారు జవహర్ లాల్ నగర్ లో మాజీ సైనికులకు కేటాయించిన నిరుపయోగంగా ఉన్న 5977ఎకరాల 3 గంటల మాజీ సైనికుల ఫైరింగ్ రేంజ్ భూమిని 35 వేల మంది సైనిక కుటుంబాలకు 250 గజాల చొప్పున ఇవ్వాలని కోరారు. 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్న పాలకులు పట్టించుకున్న పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం లో హైకోర్ట్ కుడా స్పష్టమైన తీర్పునిస్తూ మాజీ సైనికులకు ఇంటి స్థలం ఇవ్వాలని సూచించ్చిందని తెలిపారు. అనేక మంది ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది మృతి చెందారని తెలిపారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలు తెగించి విధులు నిర్వహించిన తమపై సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టి సారించి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల నెరవేర్చి తమ జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో అతి త్వరలో మాజీ సైనిక కుటుంబాలతో నిరాహార దీక్షకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎండి.నూర్ ఖాన్, కసిరెడ్డి, తహెరున్నిసా బేగం, వర్ధిని, కామరున్నిసా, మార్గరేట్ పాల్గొన్నారు.

# కేసీఆర్ సర్కార్ అవినీతిని పెంచి పోషిస్తోంది

-దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కేసీఆర్‌దే.
-యువత, ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసింది
-అవినీతి లేకుండా తెలంగాణలో ఏ పని జరగట్లేదు"
-కేసీఆర్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకూ పాకింది
-బీజేపీ విజయసంకల్ప సభలో ప్రదాని నరేంద్ర మోదీ

హైదరాబాద్ జూలై 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ప్రధాని మోదీ వరంగల్ సభలో తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. దేశాభివృద్ధిలో తెలంగాణది కీలక పాత్ర అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. "కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ట్రైలర్ చూపించింది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను అడ్రస్ లేకుండా చేస్తాం. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. తెలంగాణలో కుటుంబ పార్టీలు అవినీతికి కొమ్ముకాస్తున్నాయి. 9 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి? యువత, ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసింది. అవినీతి లేకుండా తెలంగాణలో ఏ పని జరగట్లేదు'' అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తెలుగువారి ప్రతిభ కీలకంగా మారిందన్నారు. తెలంగాణలో రూ.6 వేల కోట్లతో నేషనల్ హైవేలు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక హబ్‌గా మారుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా కంపెనీలు వస్తున్నాయన్నారు. తెలంగాణలో రూ.6 వేల కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.తెలంగాణలో రైల్వే ట్రాక్‌ల కనెక్టివిటీని పెంచుతున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ క్రమంలోనే కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకూ పాకిందంటూ ఢిల్లీ లిక్కర్ స్కాంను ఉద్దేశించి ఎమ్మెల్సీ కవితపై పరోక్ష విమర్శలు చేశారు. ఎక్కడైనా అభివృద్ధి కోసం రాష్ట్రాలు కలిసి పనిచేస్తాయని.. కానీ అవినీతి కోసం తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. దీని కోసమేనా యువత ఆత్మబలిదానాలు చేసిందని మోదీ ప్రశ్నించారు.

# మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ 17,000 మంది ఉద్యోగులకు వర్చువల్ రియాలిటీ

న్యూఢిల్లీ, జులై 8:బొగ్గు మంత్రిత్వ శాఖ అధీనంలోని మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (మహానది కోల్‌ఫీల్డ్స్), 2026 నాటికి తన 17,000 మంది కార్మికులకు భద్రత కార్యాచరణ శిక్షణను అందించడానికి వర్చువల్ రియాలిటీ (వీఆర్) ఆధారిత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. కోల్ ఇండియా అనుబంధ సంస్థ నైపుణ్యం కోసం రూ. 6.5 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. బొగ్గు గని కార్మికులలో వృద్ధి కోసమే ఈ ప్రయత్నం. సురక్షితమైన ఉత్పాదక మైనింగ్ కార్యకలాపాలకు నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని నొక్కిచెబుతూ, మహానది కోల్‌ఫీల్డ్స్ ఛైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్ సింగ్, పురోగతి పరిచయంతో సరిపోలడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా క్రమ శిక్షణ నైపుణ్యాల అప్‌గ్రేడేషన్ అవసరమని పేర్కొన్నారు. మైనింగ్ రంగంలో కొత్త టెక్నాలజీలు తప్పనిసరన్నారు.మహానది కోల్‌ఫీల్డ్స్ 2026 నాటికి 300 మిలియన్ టన్నుల (ఎంటీ) బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి కోల్ ఇండియా లిమిటెడ్ ఒక బిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేలా కార్యాచరణ కార్యకలాపాల్లో నిమగ్నమైన శ్రామిక శక్తి సాంకేతిక నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేయాలని యోచిస్తోంది. కార్మికులకు వీఆర్-ఆధారిత శిక్షణ ఖర్చు సమయాన్ని ఆదా చేస్తుంది, అయినప్పటికీ శిక్షణార్థులు సాధించిన నైపుణ్యాలపై నిష్పాక్షికమైన స్వయంచాలకంగా రూపొందించబడిన అభిప్రాయాన్ని అందిస్తుంది. వ్యాపార ప్రక్రియలలో డిజిటలైజేషన్‌కు ఒక అడుగుగా ప్రారంభించబడింది, సుమారు 17,000 మంది డిపార్ట్‌మెంటల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వీఆర్-ఆధారిత శిక్షణను ప్రవేశపెట్టడం ఈ ఆధునిక సాంకేతికతను ప్రభావితం చేసే 18 శిక్షణా మాడ్యూళ్లకు ప్రధాన చొరవగా ఉపయోగపడుతుంది. వ్యాపార ప్రక్రియలలో కొత్త సాంకేతికతలను పరిచయం చేయడానికి కోల్ ఇండియా లిమిటెడ్‌లో ఫ్లాగ్ బేరర్ అయిన మహానది కోల్‌ఫీల్డ్స్, ఆర్‌డీ సంస్థలు పరిశ్రమ నిపుణులతో సమన్వయ ప్రయత్నాలు జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా వ్యాపార కార్యకలాపాలను ఆధునీకరించే ప్రక్రియలో ఉంది. మహానది కోల్‌ఫీల్డ్స్ ఇన్నోవేషన్ సెల్, సేఫ్టీ ఉ రెస్క్యూ, ఎలక్ట్రికల్ ఉ మెకానికల్, తవ్వకం ఎలక్ట్రానిక్స్ ఉ టెలికమ్యూనికేషన్స్ విభాగాలు సంయుక్తంగా నాయకత్వం వహించిన ఈ చొరవ, 3డీ అనుకరణ వీఆర్-ప్లాట్‌ఫారమ్‌లపై అతుకులు లేని శిక్షణను ఏకీకృతం చేయడానికి ఉద్దేశించబడింది. ఇది బొగ్గు గనులు లేదా వర్క్‌షాప్‌లలో ఉద్యోగాలు చేపట్టే ముందు కార్మికులకు సురక్షితమైన శిక్షణ వాతావరణాన్ని అందిస్తుంది, అయితే ప్రాథమిక శిక్షణ ఇండక్షన్‌లో ప్రమాదకర కార్యకలాపాలకు ప్రత్యక్షంగా గురికావడాన్ని తగ్గిస్తుంది. కాంటాక్ట్ హ్యూమన్ రిసోర్స్ ప్రాక్టీషనర్స్ (సీహెచ్‌ఆర్పీ -ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., హైదరాబాద్‌కు చెందిన వర్చువల్ రియాలిటీ టెక్నాలజీ కంపెనీకి ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్ (జీఈఎం)లో పోటీ బిడ్డింగ్ ద్వారా అనుకరణ వాతావరణాన్ని అభివృద్ధి చేయడం బ్లాస్టింగ్, మైన్ ఇన్స్‌పెక్షన్, ఎలక్ట్రికల్ సేఫ్టీ వంటి రంగాలలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఉద్యోగాన్ని అప్పగించారు. పని, ట్రాఫిక్ అనుకరణ, ఇంజిన్/ప్రసార నిర్వహణ మొదలైనవి. ఒడిశాలోని సుందర్‌గఢ్, ఝర్సుగూడ అంగుల్ జిల్లాల్లో మైనింగ్ కార్యకలాపాలతో కోల్ ఇండియా లిమిటెడ్ అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసే అనుబంధ సంస్థ మహానది కోల్‌ఫీల్డ్స్, గత ఆర్థిక సంవత్సరంలో 2022-23లో 193 మిలియన్ టన్నులకు పైగా బొగ్గును ఉత్పత్తి చేసి రికార్డు స్థాయిలో 148 మిలియన్ టన్నుల బొగ్గును పంపిణీ చేసింది. విద్యుదుత్పత్తి కేంద్రం.

# పీఎం గతిశక్తి ఆధ్వర్యంలోని నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ తన 51వ సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించిన ఐదు ప్రాజెక్టులకు సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 8:పరిశ్రమలు మరియు అంతర్గత వాణిజ్యం (డిపిఐఐటి), వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రమోషన్ విభాగం (డిపిఐఐటి), శ్రీ రాజేష్ కుమార్ సింగ్ అధ్యక్షతన పిఎం గతిశక్తి ఆధ్వర్యంలో నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ యొక్క 51వ సమావేశంలో శ్రీమతి. సుమితా దావ్రా, ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్),డిపిఐఐటి, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్‌టిహెచ్)కు చెందిన రూ.15,683 కోట్ల విలువగలిగిన ఐదు ప్రాజెక్టులు మూల్యాంకనం చేయబడ్డాయి.

మిజోరం (1), మహారాష్ట్ర (2), ఉత్తరాఖండ్ (1) మరియు కాన్పూర్ (1) రాష్ట్రాలు మరియు నగరాల్లోని ఈ ఐదు ప్రాజెక్టులు పారిశ్రామిక క్లస్టర్‌లు మరియు సామాజిక రంగ ఆస్తులకు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని మరియు సరుకు రవాణా మరియు రద్దీని తగ్గించడం ద్వారా లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు.

ప్రాంతీయ కనెక్టివిటీ దృక్కోణంలో భారతమాల పరియోజన-2 కింద ప్రతిపాదించబడిన 2.5 కి.మీ.ల గ్రీన్‌ఫీల్డ్ ట్విన్ ట్యూబ్ యూని-డైరెక్షనల్ ఐజ్వాల్ బైపాస్ టన్నెల్, మయన్మార్ మరియు ఈశాన్య ప్రాంతంలోని కలదాన్ నదిపై సిట్వే ఓడరేవు మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది.

ఇది సాయిరాంగ్, ఐజ్వాల్, సెలింగ్‌లోని ఆర్థిక కేంద్రాలు, జోరామ్ మెడికల్ కాలేజ్, మిజోరం సెంట్రల్ యూనివర్సిటీ మరియు ఎన్ఐటి ఐజ్వాల్‌తో సహా సామాజిక రంగ ఆస్తులు మరియు సోలమన్ టెంపుల్ చర్చ్, ఐజ్వాల్, మిజోరాం స్టేట్ మ్యూజియం, ఐజ్వాల్‌తో సహా పర్యాటక ప్రదేశాలకు కనెక్టివిటీని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ సగటు వేగం 50% పెరుగుదల కారణంగా తీసుకున్న సమయాన్ని తగ్గిస్తుంది మరియు సామర్థ్యాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ సొరంగం ద్వారా ఫైబాక్ మరియు సాయిరాంగ్ మధ్య ప్రయాణ దూరం మరియు సమయం వరుసగా 39% మరియు 60% తగ్గుతుందని భావిస్తున్నారు.

ఆర్థిక కేంద్రాలు, మతపరమైన మరియు పర్యాటక ప్రదేశాలు, పారిశ్రామిక సమూహాలు మరియు రక్షణ ఆస్తులకు కనెక్టివిటీ దృక్కోణం నుండి ముఖ్యమైన మహారాష్ట్ర రాష్ట్రంలోని రెండు సామర్థ్యాల పెంపుదల ప్రాజెక్టులు మూల్యాంకనం చేయబడ్డాయి.

రెండు ప్రాజెక్టులు- నాసిక్ ఫాటా నుండి ఖేడ్ అలైన్‌మెంట్ మరియు సంత్ జ్ఞానేశ్వర్ మహారాజ్ పాల్కీ మార్గ్, ప్రధానమంత్రి గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ యొక్క ముఖ్య సూత్రాలపై దృష్టి సారించి ఎన్ఎంపి పోర్టల్‌ని ఉపయోగించి ప్లాన్ చేయబడ్డాయి

. ఇవి 10 ఎకనామిక్ నోడ్‌లు మరియు 12 సోషల్ నోడ్‌లకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి సమగ్రతతో బహుళ-మోడాలిటీని మెరుగుపరచడానికి ఉద్దేశించబడ్డాయి.మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు మెరుగైన యుటిలిటీ నెట్‌వర్క్ ఉన్నాయి.

ఎన్ఎంపి పోర్టల్‌లో క్లియరెన్స్ / ఆమోదం అవసరాలను గుర్తించడం ద్వారా భూ సేకరణ మరియు ఇతర క్లియరెన్స్‌లు ఆప్టిమైజ్ చేయబడుతున్నాయి.

ఉపశమన చర్యల కోసం నిర్మాణంపై ప్రతిపాదిత ప్రాజెక్ట్‌లో 20 కొండచరియలు, 11 మునిగిపోతున్న మండలాలు మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని 2 వంతెనలు ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ ప్రాంతంలోని వివిధ ప్రాంతాల మధ్య సంవత్సరం పొడవునా కనెక్టివిటీని నిర్ధారిస్తాయి.

కర్ణప్రయాగ్ మరియు గౌచర్ వంటి పారిశ్రామిక ప్రదేశాలు, గౌచర్‌లో ఉన్న హెలిప్యాడ్‌లు మరియు విపత్తు నిర్వహణ దృక్పథంలో కీలకమైనవి.

భారతమాల కింద కాన్పూర్ నగరం చుట్టూ 6లానింగ్ బైపాస్/రింగ్ రోడ్ల నిర్మాణం యొక్క గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ ప్రయాణ దూరం మరియు సమయం మరియు ఇంధన వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉంది.

కాన్పూర్ సిటీ రద్దీని తగ్గించడానికి మరియు లక్నో కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌వే,ఎన్‌హెచ్-19 మధ్య మరియు చకేరీ విమానాశ్రయం వైపు నేరుగా కనెక్టివిటీని అందించడానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుంది.

గతిశక్తి ఫ్రేమ్‌వర్క్‌లో స్లర్రీ పైప్‌లైన్ ప్రాజెక్టులను చేర్చాలనే ఉక్కు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్) ప్రతిపాదన మరియు నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ మూల్యాంకన ప్రక్రియపై చర్చ కూడా జరిగింది.

మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మరియు హైవేస్, మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, మినిస్ట్రీ ఆఫ్ పోర్ట్‌లు, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్, మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్, మినిస్ట్రీ ఆఫ్ పవర్, మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం మరియు నేచురల్ గ్యాస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డిఓటి) నుండి ఎన్‌పిజి సభ్యులు , మినిస్ట్రీ ఆఫ్ న్యూఅండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మరియు నీతి ఆయోగ్ 51వ ఎన్‌పిజి సమావేశంలో సంబంధిత రాష్ట్రాల ప్రతినిధులతో పాటు పాల్గొన్నారు.

అక్టోబర్ 13,2021న ప్రారంభించబడిన పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఎంపి) మౌలిక సదుపాయాల ప్రణాళిక మరియు అమలుకు 'మొత్తం ప్రభుత్వ' విధానాన్ని అవలంబించింది. పిఎం గతిశక్తి (పిఎంజిఎన్)ని అమలు చేయడానికి రెండు కీలక అంశాలు: (1) జీఐఎస్ డేటా ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ మరియు (2) సంస్థాగత ఫ్రేమ్‌వర్క్.

పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఎంపి) డైనమిక్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జిఐఎస్) ప్లాట్‌ఫారమ్‌లో అభివృద్ధి చేయబడింది. ఇందులో ఆర్థిక మరియు సామాజిక మౌలిక సదుపాయాలు, ట్రంక్ మరియు యుటిలిటీ నెట్‌వర్క్, మల్టీమోడల్ కనెక్టివిటీ, టూరిస్ట్ స్పాట్‌లు, ల్యాండ్ రెవెన్యూ మ్యాప్‌లు, అటవీ సరిహద్దులు మొదలైన వాటిపై డేటా రూపొందించబడింది. ప్రాజెక్ట్ ప్రణాళిక మరియు అమలు కోసం అవసరమైన ఎన్ఎంపిపై మ్యాప్ చేయబడ్డాయి.ఎన్ఎంపి అనేది మౌలిక సదుపాయాల ప్రణాళిక మరియు అమలులో లైన్ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్లు మరియు రాష్ట్రాలు/యూటీలకు మద్దతు ఇవ్వడానికి ప్రాజెక్ట్ ప్లానింగ్ టూల్స్, డైనమిక్ డ్యాష్‌బోర్డ్‌లు,ఎంఐఎస్ రిపోర్ట్ జనరేషన్ మొదలైనవాటితో డేటా ఆధారిత నిర్ణయ మద్దతు వ్యవస్థగా మరింత అభివృద్ధి చేయబడింది.

ఇప్పటివరకు 8 మౌలిక సదుపాయాలు, 13 ఆర్థిక మరియు 18 సామాజిక రంగ మంత్రిత్వ శాఖలు/విభాగాలు మరియు 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలతో సహా 39 లైన్ మినిస్ట్రీలు/డిపార్ట్‌మెంట్లు పిఎం గతిశక్తి ఎన్ఎంపిలో చేర్చబడ్డాయి.

ఎన్‌పవర్డ్ గ్రూప్ ఆఫ్ సెక్రటరీస్ (ఈజీఓఎస్), నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్‌పిజి) మరియు టెక్నికల్ సపోర్ట్ యూనిట్ (టీఎస్‌యు)తో కూడిన సంస్థాగత ఫ్రేమ్‌వర్క్ కేంద్ర స్థాయిలో పూర్తిగా పని చేస్తుంది. ఆమోదించబడిన సిసిఈఏ నోట్ ప్రకారం లాజిస్టిక్స్ విభాగం ఎన్‌పిజిని అమలు చేసింది మరియు నవంబర్ 2021 నుండి ఈజీఓఎస్‌కి సెక్రటేరియట్‌గా వ్యవహరిస్తోంది. ప్రతి రాష్ట్రం/యూటీలో ఏర్పాటు చేయాల్సిన సారూప్య సంస్థాగత ఫ్రేమ్‌వర్క్ పూర్తయింది మరియు పూర్తిగా పని చేస్తోంది.

ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్)డిపిఐఐటీ అధ్యక్షతన ప్రతి పదిహేను రోజులకు జరిగే ఎన్‌పిజి సమావేశాల సందర్భంగా వివిధ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్ల ప్రాజెక్ట్ ప్రతిపాదనలు ఇతర మంత్రిత్వ శాఖలు/అటవీ/వన్యప్రాణుల తేదీ లేయర్‌ల ఆస్తులతో సహా పిఎం గతిశక్తి సూత్రాలను మూల్యాంకనం చేస్తారు; ఇప్పటికే ఉన్న ప్రభుత్వ భూమిని సాధ్యమైనంత వరకు వినియోగించుకోవడం; ప్రభావ ప్రాంతం యొక్క సమగ్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధి మొదలైనవి వీటిలో ఉన్నాయి. అంతరాయాన్ని తగ్గించడం, కాంప్లిమెంటరీలను అన్వేషించడం, మల్టీమోడల్ కనెక్టివిటీ కోసం ఆప్టిమైజ్ చేయబడిన మరియు సంపూర్ణమైన ప్రణాళికను ప్రోత్సహించడం మరియు చివరి మైలు కనెక్టివిటీ మరియు లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం దీని లక్ష్యం.




# ఇడుపులపాయ ఘాట్‌లో వైఎస్ఆర్‌కు జగన్ నివాళి ..

అమరావతి, జులై 8: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్ ఆర్ తనయుడు జగన్మోహన్ రెడ్డి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జగన్.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ఇడుపులపాయ ఎస్టేట్‌కు చేరుకున్నారు. అక్కడ తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్‌కు నివాళులర్పించారు. . అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

అంతకుముందు ఉదయం వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన తండ్రి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం అక్కడి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిల కుమారుడు రాజారెడ్డి, కూతురు అంజలి, దివంగత జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత.. తదితరులు పాల్గొన్నారు.

# జీ 20 మేయర్ల సదస్సులో వై ఎస్సార్‌కు నివాళి

తిరుపతి, జులై 8: గుజరాత్ రాష్ట్రంలోని అహ్మాదాబాద్ లో జరుగుతున్న జీ 20 : అర్బన్ 20 మేయర్ల సదస్సు ఈ రోజు స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించింది.

త్వరలో జరగనున్న జి 20 దేశాల సన్నాహాలలో భాగంగా ఈ రోజు అహ్మాదాబాద్ లో మేయర్ 20 పేరుతో జాతీయ, అంతర్జాతీయ సిటీ మేయర్ల సదస్సు జరిగింది. ఆ సదస్సులో పాల్గొన్న తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ హరి వెంకట కుమారి, దేశానికి చెందిన పలు నగరాల మేయర్లతో సహా భూటాన్, జపాన్ సిటీ మేయర్లు కూడా ఘనంగా నివాళులర్పించారు.

వైఎస్ మరణాంతర పరిణామాల్ని ఈ సందర్భంగా అక్కడి వారంతా గుర్తు చేసుకున్నామని, సీఎంగా వైఎస్‌తో తమకున్న జ్ఞాపకాల్ని అందరికీ తెలియజేసి పదిలపర్చుకున్నామని డాక్టర్ శిరీష తెలిపారు.

# బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి



అమరావతి, జులై 8: ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. జలపాతం అందాలను తిలకిస్తూ సెల్ ఫోన్ లో బొగత జలపాతం ఫోటోలను చిత్రీకరించి ఆనందాన్ని పొందుతున్నారు. సెకండ్ శనివారం కావడంతో పర్యాటకులు అత్యధికంగా తరలివచ్చారు. రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా.. ఆంధ్ర రాష్ట్రం, ఛతీస్ గడ్ రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు అందాలను ఆస్వాదిస్తూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు.

కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చిన పర్యాటకులు బొగత జలపాత ప్రాంగణంలో రోజంతా గడిపి విందులు, వినోదాలతో ఆనందం పొందుతున్నారు. బొగత జలపాతాన్ని సందర్శించిన పర్యాటకులు బహుత లోయలో జలకాలాడుతూ తల స్నానాలు చేస్తున్నారు. బొగత జలపాతానికి పర్యాటకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది. కానీ ఇక్కడ అధికారులు మాత్రం పర్యాటకులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి బొగత పర్యాటక కేంద్రం వద్ద సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సందర్శకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 2023 సంవత్సరానికి "టైమ్‌లీ పేమెంట్స్ (సీపీఎస్‌ఈలు)" విభాగంలో జీఈఎం పురస్కారం అందుకున్న ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్



న్యూఢిల్లీ, జులై 8:భారత బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నవరత్న కంపెనీ అయిన ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్, 2023 సంవత్సరానికి, "టైమ్‌లీ పేమెంట్స్ (సీపీఎస్ఈలు)" విభాగంలో జీఈఎం పురస్కారం అందుకుంది. జీఈఎం దార్శనికతకు అనుగుణంగా ఈ-మార్కెట్ విధానాల విశ్వసనీయత మెరుగుపరచడంలో అందించిన అత్యుత్తమ సహకారానికి ఈ పురస్కారం దక్కింది. ఎన్ఎల్‌సీఐఎల్ 2017లో జీఈఎం పోర్టల్‌లో నమోదైంది. 2018-19లో రూ.2.21 కోట్ల చిన్న విలువతో ప్రారంభమైన ఎన్ఎల్‌సీఐఎల్ వృద్ధి, 2022-23లో రూ.984.93 కోట్లకు చేరి, అద్భుతమైన వృద్ధిని నమోదు చేసింది. 'గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్' (జీఈఎం) ఒక ప్రత్యేకమైన ఈ-మార్కెట్ సేవల వేదిక. వివిధ వస్తువులు, సేవలను ప్రజలకు చేర్చడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ ప్రజా సేకరణల పోర్టల్ ఇది. దేశంలో పారదర్శకమైన, అందుబాటులో ఉండే, సమర్థవంతమైన ప్రజా సేకరణలు ఉండాలన్న జీఈఎం విధానాలకు అనుగుణంగా మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఈ పురస్కారాలు అందజేస్తోంది.

ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ తరపున డైరెక్టర్ (ప్రణాళికలు ఉ ప్రాజెక్టులు) శ్రీ కె.మోహన్ రెడ్డి ఈ పురస్కారం అందుకున్నారు. సంస్థ సీఎండీ శ్రీ ప్రసన్న కుమార్ మోటుపల్లి ఎన్ఎల్‌సీఐఎల్ అధికారుల కృషిని అభినందించారు, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మోసాలకు పాల్పడుతున్న 'రిలయన్స్ బిల్డర్స్' అసోసియేషన్

-ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమంటే బెదిరింపులు
-కులం పేరుతో దూశించిన బిల్డర్ పై చర్యలు తీసుకోవాలి
-దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రేణుకుంట్ల ఎల్లయ్య



హైదరాబాద్ జూలై 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): తాము చెల్లించిన డబ్బులు ఇవ్వమని కోరితే డబ్బులు ఇవ్వక పోగా అగ్రకుల అహంకారంతో కులం పేరుతో దూశించిన బిల్డర్ రాజేష్ పై చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రేణుకుంట్ల ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదర్ గూడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితుడు కుతాడి క్రిష్ణ ఎరుకల తో కలిసి అయన మాట్లాడుతూ 'రిలయన్స్ బిల్డర్స్' అనే పేరుతో బిల్డర్ సోమూరి రాజేశ్ కిరణ్ కుటుంబ సభ్యులు రియల్ ఎస్టేట్ స్థాపించి కొండాపూర్ నందు తనకు ఓనర్స్ ప్లాట్ చూపించి 31 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం వెల్లగా బిల్డర్ రాజేష్ మాకు డబ్బులు ఇవ్వలేదని ప్లాట్ రిజిస్ట్రేషన్ ఆపేశామని అసలు ఓనర్లు వి.కల్పనరెడ్డి భర్త డా.జి.కిరణ్ రెడ్డి తెలిపారని అన్నారు. విషయం తెలుసుకుని సోమూరి రాజేశ్ కిరణ్ ను 31 లక్షలు తిరిగి ఇవ్వాలని గట్టిగా నిలదీయగా కులం పేరుతో దూషించడమే కాకుండా పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమకు తెలుసంటూ రెండేళ్లుగా డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేసత్తా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి వల్ల తనకు ప్రాణహాని ఉంది అని తక్షణమే వారందరిపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీర్రు యాకస్వామి, కూతాడి కుమార్, చెరుకు రమేష్, కూతాడి మల్లేష్, ఆనంద్ ప్రకాష్, కె.విష్ణు పాల్గొన్నారు.

# షర్మిలను కలిసిన వెంకీ అల్లిక

ఖమ్మం, జులై 8: (నేటినిజం ప్రతినిధి): మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా వైస్సార్ విగ్రహ ఆవిష్కరణకు పాలేరు నియోజకవర్గం ఖమ్మం రురల్ మండలంలోని వైస్సార్ తెలంగాణ నూతన కార్యాలయానికి వచ్చిన వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలను కలిసి వైస్సార్ బొమ్మతో ఉన్న చిత్ర పటాన్ని షర్మిలకు గిఫ్ట్ గా ఇచ్చారు. అనంతరం మీడియాతో వెంకీ అల్లిక మాట్లాడుతు..పాలేరులో షర్మిలక్క గెలుపుతథ్యం అనిమాట్లాడారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటి నిజం ప్రతినిధి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూసోషల్ మీడియాలో నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ లాటరీలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం, నకిలీ గిఫ్టు బాక్సులు,లోన్ యాప్ మొదలగు వంటి వాటిని చూసి ప్రజలు మోసపోవద్దని, వీటి పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదని, ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారన్నారు. కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ వారం రోజులు వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు వెల్లడించారు. వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి వాట్సప్ కి పార్ట్ టైం జాబ్స్ అని మెసేజ్ వచ్చిందని, సైబర్ నేరస్థుడు బాధితునితో వాట్సప్ లో చాట్ చేస్తూ ఒక వెబ్సైట్ బ్లా లింక్ షేర్ చేశాడన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా అమౌంట్ ఇన్వెస్ట్మెంట్ చేస్తూ టాస్కులు కంప్లీట్ చేయాలని నమ్మించి, మొదట చిన్న టాస్కులకి అమౌంట్ ఇన్వెస్ట్మెంట్ చేయగా బాధితునికి అమౌంట్ వచ్చిందని, తర్వాత టాస్కులు పెంచుకోవడం వల్ల బాధితునికి ఎటువంటి అమౌంట్ రాలేదన్నారు. బాధితుడు అది సైబర్ ప్రాడని గమనించాడని, బాధితుడు 1,04,393 నష్టపోయాడన్నారు.

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఫేస్బుక్లో బైక్ అమ్మబడునని పోస్ట్ చూశాడని, వారిని కాంటాక్ట్ చేయగా వాళ్ళు ఆర్మీ పర్సన్ అని చెప్పి బైక్ కాస్ట్ 33000గా ఫిక్స్ చేశారని అన్నారు. తర్వాత బండిని అడ్రస్ కి హోం డెలివరీ చేస్తామని చెప్పి డెలివరీ చార్జెస్, జీఎస్టీ టాక్స్ అని బాధితుని వద్ద నుంచి పలు దఫాలుగా 44,000 రూపాయలు ట్రాన్ఫర్ చేయించుకున్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఇన్స్టాగ్రామ్ లో దాని ఫైనాన్స్ అని ఆడ్ చూసి అప్లై చేశాడని, తర్వాత సస్పెక్ట్ అన్నోన్ నెంబర్ నుంచి కాల్ చేసి బాధితునికి లక్ష రూపాయల లోన్ ఇస్తామని చెప్పి అప్లికేషన్ చార్జెస్, ఇన్సూరెన్స్ చార్జెస్ అని, రిఫండ్ చార్జెస్ అని వ్యక్తితో మనీ ట్రాన్ఫర్ చేయించుకున్నాడని తెలిపారు. తద్వారా బాధితుడు 21000 నష్టపోయాడన్నారు. వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి ఇన్స్టాగ్రామ్ లో తన సమీప బంధువు ప్రొఫైల్ పిక్చర్ తో న్యూ ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చిందని, బాధితుడు తన నిజమైన బంధువు అని భావించి రిక్వెస్ట్ ని యాక్సెప్ట్ చేశాడన్నారు. అర్జెంటుగా డబ్బులు అవసరం ఉన్నాయని గూగుల్ పే చేయమని అన్నోన్ నెంబర్ సెండ్ చేశాడన్నారు. బాధితుడు అది నిజమని నమ్మి 6500 సెండ్ చేశాడన్నారు. తర్వాత అది ఫ్రాడ్ అని తెలిసి మోసపోయాడన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి అన్నోన్ నెంబర్ నుంచి వాట్సప్ కి పార్ట్ టైం జాబ్స్ అని మెసేజ్ వచ్చిందని, సైబర్ నేరస్థుడు బాధితునితో వాట్సప్ లో చాట్ చేస్తూ ఒక వెబ్సైట్ బ్లా లింక్ షేర్ చేశాడన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా అమౌంట్ ఇన్వెస్ట్మెంట్ చేస్తేటాస్కులు కంప్లీట్ చేయాలని తెలిపారు. మొదట చిన్న టాస్కులకి బాధితునికి అమౌంట్ వచ్చిందని, తర్వాత టాస్కులు పెంచుకోవడం వల్ల బాధితునికి ఎటువంటి అమౌంట్ రాలేదన్నారు. బాధితుడు అది సైబర్ ప్రాడని గమనించాడని, 1,14,000/ – నష్టపోయాడన్నారు. లాటరి,లోన్ వచ్చిందని, కాల్ గాని, మెసేజ్ గాని వస్తే ఆశపడకుండా అనుమానించాలని, వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యవద్దని, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, బెదిరించి డబ్బులు లాగేస్తారన్నారు. వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని, తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి, ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారన్నారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని అన్నారు. ఉద్యోగం ఇస్తామని, మెసేజస్ చేసి డబ్బులు కట్టమంటున్నారని అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించాలన్నారు.

# సీటింగ్ అకామడేషన్ ఉన్న ఏసీ రైళ్లలో ప్రయాణ ఛార్జీల్లో డిస్కౌంట్ స్కీమ్

న్యూఢిల్లీ జులై 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: రైల్వే ప్రయాణికులకు రైల్వే మంత్రిత్వ శాఖ శుభవార్త చెప్పింది. సీటింగ్ అకామడేషన్ ఉన్న ఏసీ రైళ్లలో ప్రయాణ ఛార్జీల్లో డిస్కౌంట్ స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని రైల్వే జోన్లను ఆదేశించింది. గడచిన 30 రోజుల్లో 50 శాతం కన్నా తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న ఈ రైళ్లలో ఈ ఆఫర్‌ను ప్రకటించాలని తెలిపింది. రైళ్లలో వసతులు సాధ్యమైనంత ఎక్కువగా వినియోగమయ్యే విధంగా చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇటువంటి ఏసీ రైళ్ల ప్రయాణ ఛార్జీల్లో డిస్కౌంట్ ఆఫర్ వెంటనే అమల్లోకి వస్తుందని, అయితే ఇప్పటికే టిక్కెట్లను బుక్ చేసుకున్నవారికి ఈ ఆఫర్ వర్తించదని, ఎటువంటి తిరిగి చెల్లింపులు ఉండబోవని వివరించింది.

## డిస్కౌంట్ పథకం వివరాలు :

– ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాసెస్‌కు మాత్రమే ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. అనుభూతి, విస్టాడోమ్ బోగీలు ఉన్న రైళ్లు సహా ఏసీ సిట్టింగ్ అకామడేషన్ ఉన్న అన్ని రైళ్లకూ వర్తిస్తుంది.

– టిక్కెట్ మూల ఛార్జీలో గరిష్ఠంగా 25 శాతం డిస్కౌంట్ ప్రయాణికునికి లభిస్తుంది. అయితే రిజర్వేషన్ ఛార్జీలు, సూపర్‌ఫాస్ట్ ఛార్జీలు, జీఎస్‌టీ వేర్వేరుగా విధిస్తారు.

– వందే భారత్ రైళ్లలో గడచిన 30 రోజుల్లో 50 శాతం కన్నా తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న రైళ్లలో బేస్ ఫేర్ (మూల ఛార్జీ)పై గరిష్ఠంగా 25 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.

– ఈ డిస్కౌంట్ పథకం గరిష్ఠంగా ఆరు నెలలపాటు అమలవుతుంది. డిమాండ్‌నుబట్టి నెలవారీ లేదా సీజనల్ లేదా వారాంతపు రోజులు ఈ పథకం అమలవుతుంది.

– ఈ రైళ్లలో ఆక్యుపెన్సీ ఆధారంగా ఈ పథకాన్ని సమీక్షించి, పొడిగించడమా? ఉపసంహరించడమా? అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు.

– సెలవులు, పండుగల సమయంలో నడిపే ప్రత్యేక రైళ్లకు ఈ పథకం వర్తించదు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## -కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫిరోజ్ పాషా



రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటి నిజం ప్రతినిధి): కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి షేక్ ఫిరోజ్ పాషా పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ 2004లో జల యజ్ఞంతో రైతుల కష్టాలు తీర్చినటువంటిఅపార భగీరథుడు వైఎస్సార్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని గుర్తు చేశారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 108, 104 వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల నాడీ తెలిసినటువంటి మహానేతగా వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని అన్నారు. పోడు భూములు పంచిన చరిత్ర, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇలా ఎన్నో బృహత్తర పథకాలు తీసుకవచ్చారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, గ్రామ అధ్యక్షులు మాందాల లింబయ్య, నిత్యానందం, మంగళిపల్లి శంకర్, ప్రభాకర్ రెడ్డి, కాశీరాం, గొట్టె రవీందర్, ధర్మేందర్, మహమ్మద్ చాంద్, చక్రాల నాగరాజు, పాషా, పాకాల వినయ్ గౌడ్, పని గోవర్ధన్ మాందాల కిషన్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల గుండె చప్పుడు వైయస్సార్-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటి నిజం ప్రతినిధి): ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని వారు గుర్తు చేశారు.రైతును రాజు చేయాలని సంకల్పంతోని తొలి సంతకం ఉచిత కరెంటు పైన చేయడం జరిగిందన్నారు. జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు కట్టిన ఘనత డాక్టర్ వైయస్సార్దని ఆయన గుర్తు చేశారు. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యాన్ని అందించిన గొప్ప మహానేత వైయస్సార్ అని కొనియాడారు.ఫీజు రీబర్ మెంట్ ద్వారా ఉచితంగా విద్యనందించి ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లను, ఇంజనీర్లను చేసిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయనకే దక్కిందన్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 108 అంబులెన్స్ వచ్చి ప్రమాదం జరిగిన వ్యక్తిని హాస్పిటల్కు ఉచితంగా చేర్చి ప్రాణాలు కాపాడిన వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అన్నారు.అప్పుడు వేములవాడ నియోజకవర్గానికి నాలుగు జూనియర్ కాలేజీలను మంజూరు చేసినటువంటి గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అని, వేములవాడ ప్రాంతం మెట్ట ప్రాంతమని, సాగునీటికి కటకటాలు ఉన్నదని చెప్పగానే ఫేస్ వన్ ఫేస్టు ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైయస్సార్ అని గుర్తు చేశారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు, ప్రజలకు నీటి సౌకర్యం ఉండాలని, ఎల్ఎండి నుండి పైప్ లైన్ ద్వారా వేములవాడకు 9 కోట్లు మంజూరు చేశారని వారు గుర్తు చేశారు.

అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ, అర్బన్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య నాయకులు సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలక రమేష్, తూమ్ మధు, కనికరపు రాకేష్, నిత్యానందరావు, ఇటిక్యాల లింగయ్య, నాగుల విష్ణు, కోలకాని రాజు, మామిడాల శ్రీకాంత్, పండుగ పరశురాం, కూర దేవయ్య, ఖమ్మం గణేష్ అక్కడ పెల్లి నరేష్, నాగుల మహేష్, మర్రిపల్లి రాజు, ఆటో లింగం, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రమేష్ బాబును కలిసిన డివిజన్ రెడ్డి సంఘ సభ్యులు



రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, సభ్యులు నేడు వేములవాడ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ని వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలో రెడ్డి సంఘ భవన నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని శాసనసభ్యులు రమేష్ కోరారు. దీనికి ఎంఎల్ఏ. రమేష్ స్పందిస్తూ సంఘ అభివృద్ధికి నా వంతు కృషి తప్పక వుంటుందని, భవన నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపుకు సంపూర్ణంగా సహకరిస్తానని సంఘ సభ్యులకు తెలియచేశారు. అనంతరం సంఘ సభ్యులు ఎంఎల్ఏని శాలువాతో సన్మానించారు.

# నూతనోత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ “ఫ్యూజన్-2023” మరియు డా॥వి.నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని మరియు వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ ఫ్యూజన్-2023” పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరైసాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వాలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థులఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారుఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని ?శ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని మరియు ప్రోత్సాహకాలను అందిస్తున్నామని




తెలియజేశారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు నేడు అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదనితెలుపుతూ వారి విద్యావిధానాలు చాలా మార్గదర్శకమని మరియు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తు విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారుఇటీవల కాలంలో నిర్వహించిన పలు పరీక్షలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.వేడుకలలో భాగంగా పాఠశాల బృందం నరేందర్ రెడ్డి గారి జన్మదినోత్సవాన్ని వేడుకగా ఆకాశమే హద్దుగా అన్నటుగా వైభవంగా శాస్త్రోత్తంగా నిర్వహించారు, వారు కేకును కట్చేసి వారి ఆనందాన్ని పంచుకుంటూ వేడుకలు నిర్వహించినందుకు గాను సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు మరియు సిబ్బంది కానుకగా జ్ఞాపికను ప్రధానం చేశారు. నిబ్బంది వారికి జన్మదినోత్సవ శు భాబినందనలను తెలియజేస్తూ వారి ఆప్యాయతను పంచుకున్నారుఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు.వేడుకలలో భాగంగావిద్యార్థులుప్రదర్శించినటువంటి గువ్వాగోరింక, మనసాతెలుసా, బుల్లెట్ బండి ఐఆమ్ పర్ఫెక్ట్ – మిస్టర్ పర్ఫెక్ట్, సాహో – సాహో పలు నృత్యాలు అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల సహకారానికి సంబంధించిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసిన భారతదేశం మరియు పనామా

న్యూఢిల్లీ, జులై 8:ఎన్నికల నిర్వహణ మరియు పరిపాలన రంగంలో తమ కొనసాగుతున్న సహకారం కోసం సంస్థాగత ఫ్రేమ్వర్క్ను ఏర్పాటు చేయడానికి పనామా సిటీలో భారత ఎన్నికల సంఘం మరియు పనామా ఎలక్టోరల్ ట్రిబ్యునల్ (ఈటీ) ఈరోజు అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ఈసీఐ ప్రతినిధి బృందం, పనామా ఎలక్టోరల్ ట్రిబ్యునల్ ప్రిసైడింగ్ మేజిస్ట్రేట్ మిస్టర్ఆల్ఫ్రెడో జుంకా వెండెహేక్తో రెండు ఎన్నికల నిర్వహణ సంస్థల (ఈఎంబి) మధ్య సహకారాన్ని మరియు విజ్ఞాన మార్పిడిని బలోపేతం చేయడంపై పరస్పర చర్చలు జరిపింది. కార్యక్రమంలో మొదటి వైస్ ప్రెసిడెన్షియల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎడ్వర్డో వాల్డెస్ ఎస్కోఫరీ మరియు పనామా ఈటీ రెండవ వైస్ ప్రెసిడెంట్ మేజిస్ట్రేట్ శ్రీ లూయిస్ ఎ. గుయెర్రా మోరేల్స్ కూడా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఈసీ శ్రీ రాజీవ్ కుమార్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఎమ్ఓయు ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల సంస్థలతో నిమగ్నమై, ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య ప్రక్రియలను బలోపేతం చేయడానికి ఈసీఐకి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. “ప్రపంచంలోని ఉత్తమ ఎన్నికల సమగ్రత అభ్యాసాల నుండి నేర్చుకుంటూనే ఈసీఐ ఇతర దేశాలకు ఉచిత, న్యాయమైన మరియు పారదర్శక ఎన్నికలను నిర్వహించడంలో దాని నైపుణ్యం మరియు పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి కట్టుబడి ఉంది” అని ఆయన అన్నారు. ఇంటరాక్షన్ సందర్భంగా పనామా ఈటీ ప్రిసైడింగ్ మేజిస్ట్రేట్ శ్రీ.ఆల్ఫ్రెడో ఎన్నికలలో సాంకేతికత మరియు సోషల్ మీడియా వినియోగంపై రెండు ఈఎంబిల మధ్య సహకారం గురించి చర్చించారు. ఈసీఐ తన ‘అంతర్జాతీయ సహకార కార్యక్రమం’ ద్వారా విదేశీ ఎన్నికల నిర్వహణ సంస్థలతో (ఈఎంబీలు) దాని లింకులు మరియు సహకారాన్ని విస్తరిస్తోంది. గత సంవత్సరాల్లో మెక్సికో, బ్రెజిల్ మరియు చిలీతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసిన తరువాత, ఇది లాటిన్ అమెరికా ప్రాంతంలో ఈఎంబీతో ఈసీఐసంతకం చేసిన నాల్గవ అవగాహన ఒప్పందంగా ఉంది. ఈఎంబీలు మరియు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ సంస్థలతో మొత్తం 31 ఎంయూలు ఉన్నాయి.

భారత ఎన్నికల సంఘం మరియు పనామా ఎలక్టోరల్ ట్రిబ్యునల్ అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఎలక్షన్ బాడీస్ (ఏ-డబ్ల్యూఈబి)లో సభ్యులు. ‘సమ్మిట్ ఫర్ డెమోక్రసీ’ ఆధ్వర్యంలో ‘కోహోర్ట్ ఆన్ ఎలక్షన్స్ ఇంటెగ్రిటీ’ కోసం మార్చి 2023లో ఈసీఐ నిర్వహించిన ‘ఇన్క్లూజివ్ ఎలక్షన్స్ అండ్ ఎలక్షన్స్ ఇంటెగ్రిటీ’ అనే అంతర్జాతీయ సదస్సుకు పనామా ఈటీకి చెందిన అధికారులు కూడా హాజరయ్యారు. ఏప్రిల్ 2021లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీఐ నిర్వహించిన “అంతర్జాతీయ ఎన్నికల సందర్శకుల కార్యక్రమం”లో కూడా పనామా ఈటీకి చెందిన అధికారులు పాల్గొన్నారు. అలాగే జూన్ 2021లో ఐఐఐడిఈఎంలో ఐటీఈసీ ప్రోగ్రామ్ కింద ఎన్నికల ప్రణాళికపై శిక్షణా కోర్సుకు కూడా హాజరయ్యారు.

సంతకాల కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసీఐ ప్రతినిధి బృందం ఏ-డబ్ల్యూఈబి యొక్క 11వ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మీటింగ్ మరియు కొలంబియాలోని కార్టజేనాలో జరిగే అంతర్జాతీయ సమావేశానికి హాజరవుతుంది. అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఎలక్షన్ బాడీస్ (ఏ-డబ్ల్యూఈబి) అనేది 119 ఈఎంబీలు సభ్యులుగా ఉ 20 ప్రాంతీయ సంఘాలు/సంస్థలు అసోసియేట్ సభ్యులుగా ప్రపంచవ్యాప్తంగా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ బాడీస్ (ఈఎంబిలు) యొక్క అతిపెద్ద సంఘం.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే రమేష్ బాబు పరామర్శ




రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలో ఇటీవల అకాల మరణం చెందిన పలు కుటుంబాలను శనివారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పరామర్శించారు.

ఈ సందర్భంగా దుబాయ్ లో అనారోగ్యం తో మృతిచెందినలింగంపేటకు చెందిన ఆది మల్లయ్య, తిమ్మపూర్ లో గుండెపోటుతో మరణించిన పాతీ రాజు, నూకలమర్రి సర్పంచ్ పెండ్యాల తిరుపతి భార్య పెండ్యాల అరుణ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఓదార్చి, అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జెడ్పిటీసీలు గట్ల మీణయ్య, మ్యాకల రవి, ఎంపిపి చంద్రయ్య గౌడ్, సెస్ డైరెక్టర్లు హరి చరణ్ రావు, పొన్నాల శ్రీనివాసరావు, ఆకుల గంగారాం, వైస్ ఎంపిపి రామచంద్రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, గోస్కుల రవి, మల్యాల దేవయ్య, రైతు సమన్వయ సభ్యులు ప్రతాప రెడ్డి, కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడ్డం హనుమాండ్లు, దప్పుల అశోక్, నాయకులు గంగం మహేష్, భైరగోని రమేష్ సోయినేని బాలు , సర్పంచులు, ఎంపిటిసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మృతికి కారణం అయిన వన్య ప్రాణుల వేటగానిపై పీడీ యాక్ట్ అమలు




రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వన్యప్రాణుల వేట గురించి కరెంటు వైర్లతో షాక్ పెట్టి వన్యప్రాణులను వేటాడుచూ మరియు రైతులకు ప్రాణహాని కలిగే విధంగా ప్రవర్తించి మర్రిమడ్ల అటవీ ప్రాంతంలో పంట పొలాలకు దగ్గరలో కరెంట్ వైర్లతో షాక్ పెట్టి ఒక వ్యక్తి మరణానికి కారకుడు అయినటువంటి చందుర్తి మండలం లోని బండపల్లి గ్రామానికి చెందిన పల్లపు దేవరాజు, తండ్రి: భీమయ్య, వయసు: 39 సంవత్సరాలు అను వ్యక్తిపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు ఇవ్వగా,జిల్లా కలెక్టర్,ఎస్పీ ఆదేశాల మేరకు చందుర్తి సి.ఐ కిరణ్ కుమార్ ,కోనరావుపేట ఎస్.ఐ రమాకాంత్ లు పల్లపు దేవరాజు ను అదుపులోకి తీసుకొని అతనికి పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి శనివారం నిందితుడిని చర్లపల్లి కేంద్ర కారాగారంనకు తరలించడం జరిగింది వన్య ప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అడవుల మనుగడ కొనసాగాలంటే జంతువులు ఉండాలని అలాంటి జంతువులు వేటగాళ్లకు బలయితే అడవుల మనగడ ప్రశ్నార్ధకమవుతుందని సూచించారు. వన్య ప్రాణుల కోసం పంట పొలాల వద్ద రైతులకు, ప్రజలకు ప్రాణహాని కలిగించే విధంగా కరెంట్ వైర్లు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.పీడి యాక్ట్ అమలు చేయుటకు కృషిచేసిన వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి, చందుర్తి సి.ఐ కిరణ్ కుమార్,కోనరావుపేట ఎస్.ఐ లను రమాకాంత్ లని జిల్లా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

# పౌష్టికాహార లోపంతో చర్మవ్యాధులు



రాజన్న సిరిసిల్ల, జులై 8:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ సమీపంలో హిమాలయ పాలి క్లినిక్ లో చర్మవ్యాధుల నిపుణురాలు ఏ.భావన 24 గంటలు అందుబాటులో ఉంటారని వేములవాడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహార లోపం తద్వారా వచ్చే చర్మ వ్యాధులు,తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి చర్మ వ్యాధులు వస్తాయి.వాటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో సూచన సలహాలు అందజేశారు. అన్ని రకాల చర్మ వ్యాధులకు చికిత్స అందిస్తామని తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com